

16లో...

## ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

గరిడేపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 17, డిసెంబర్ 2025 | 16 పేజీలు





2 లో..

# నేడే తుది విడత

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి తుది విడత పోలింగ్ నిర్వహణకు నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నేడు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంటకు ముగుస్తుంది. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభిస్తారు. మంగళవారం నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు. పలు సూచనలు ఇచ్చారు. సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకొని కేటాయించిన రూట్ మ్యాప్ ద్వారా ఆయా గ్రామాలకు భారీ బందోబస్తు నడుమ చేరుకున్నారు.

పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లలో సిబ్బంది నిమగ్నమయ్యారు. తొలి, మలి విడతల పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో తుది విడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించే పనిలో పోలీస్ శాఖ అధికారులు జిల్లా యంత్రాంగం ఉన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు గట్టి నిఘా ఉంచారు. ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె దేవరకొండ డివిజన్ పరిధిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు

- పోలింగ్‌కు ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్లు
- పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు చర్యలు
- సూర్యాపేట జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 1,92,617 మంది ఓటర్లు
- నల్లగొండ జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 2,60,316 మంది ఓటర్లు


2 లో..

## గ్రామపంచాయతీ ఎన్నికలను.. పారదర్శకంగా నిర్వహించాలి

**కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

**కొండమల్లేపల్లి, 16 డిసెంబర్, ప్రభాతవార్త:** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను చిత్తశుద్ధితో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె కొండమల్లేపల్లిలో ఏర్పాటు చేసిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను సందర్శించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఆర్వోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండేలా ముందుగానే చూసుకోవాలని,

## ఓటు దుర్వినియోగానికి పాల్పడితే.. జైలు శిక్ష తప్పదు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని, అదే సమయంలో ఓటు దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలోని రూల్-227 ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్-135 ప్రకారం, బ్యాలెట్ పేపర్‌ను చించడం, బయటకు తీసుకెళ్లడం లేదా ఇతర విధాలుగా దుర్వినియోగం చేసిన వారిపై ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది తప్ప ఇతరులు ఎవరూ బ్యాలెట్

2 లో..

## నేడు తుది విడత

**(మొదటి పేజీ తరువాయి..)**

రెవెన్యూ అదనపు కలెక్టర్ దేవరకొండ ఆర్డిఓ డిపిఓ జెడ్పి సీఈఓ లతో మూడో విడత ఎన్నికల నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొంతమంది రిటర్నింగ్ అధికారుల నిరక్ష్య్లం కారణంగా మొదటి రెండో విడత ఎన్నికలలో పలుచోట్ల ఇబ్బందులు తలెత్తాయని తుది విడతలో సమస్యలు తలెత్తకుండా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కౌంటింగ్ నిర్వహణలో లోపాలు చోటు చేసుకుంటే సంబంధిత ఆర్వోలు ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మధ్యాహ్నం రెండు గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. నల్లగొండ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో 85!! వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు మిగిలిన చోట్ల వీడియోగ్రఫీ చేయించాలని ఆదేశించారు. కౌంటింగ్ పూర్తికాగానే ఫలితాలను ప్రకటించడంలో జాప్యం చేయవద్దన్నారు. అదేవిధంగా కొండమల్లేపల్లిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ త్రిపాఠి సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముగ్గురికి మించి ఓటర్లు పోలింగ్ బూతు లో ఉండవద్దన్నారు. రీకౌంటింగ్ కావాలని అభ్యర్థి కోరితే 15 నిమిషాల లోపే లిఖితపూర్వకంగా రిటర్నింగ్ ఆఫీసర్ కు దరఖాస్తు చేయాలని ఆర్వో నిర్ణయం పైనే రీకౌంటింగ్ ఆధారపడి ఉంటుందన్నారు. తుది విడతలో నల్లగొండ జిల్లాలోని 9 మండలాలలో 269 గ్రామాలలోని 2,206 వార్డులకు పోలింగ్ జరగనుంది. ఇందులో 42 గ్రామపంచాయతీలు సర్పంచులు ఏకగ్రీవం కాగా 596 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవం పోను 227 గ్రామ పంచాయతీల సర్పంచులకు 1603, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నల్లగొండ జిల్లాలో 20026 పోలింగ్ లొకేషన్ లను ఏర్పాటు చేశారు. 81 మంది స్టేజి వన్ రిటర్నింగ్ ఆఫీసర్లు, మరో 81 మంది స్టేజి వన్ ఏ ఆర్ ఓ లు, 9 మంది ఖర్చులకు సంబంధించి పరిశీలకులు, స్టేజ్ 2 రిటర్నింగ్ ఆర్వోలుగా 300 మందిని నియమించారు. 52 మంది జోనల్ ఆఫీసర్లు 83 మంది రూట్ ఆఫీసర్లు 2,647 మంది పి ఓలు, 2,959 మంది ఇతర పిఓ లను నియమించారు. 236 గ్రామపంచాయతీలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు 89 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించారు. 2006 బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేశారు. 227 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు 40 మంది జిల్లా స్థాయి అధికారులను నియమించినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. దేవరకొండ లో కూడా ఆమె డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి పలు సూచనలు ఇచ్చారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ కూడా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించి పలు సూచనలు చేశారు. సూర్యాపేట జిల్లాలో ఏడు మండలాలలో పోలింగ్ జరగనుంది. మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హుజూర్నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి, పాలకీడు మండలాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించి పలు సూచనలు చేశారు. 146 గ్రామపంచాయతీ సర్పంచులకు 1318 వార్డు సభ్యులకు పోలింగ్ జరగాల్సి ఉంది. 22 సర్పంచుల స్థానాలు 257 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం కావడంతో సూర్యాపేట జిల్లాలో తుది విడత పోలింగ్లో 124 గ్రామపంచాయతీలకు 1,061 వార్డు సభ్యుల స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది. 1176 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైన చోట బ్యాలెట్ పేపర్లు తీసుకునే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్లకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో కు సమాచారం ఇవ్వాలన్నారు. ఒంటిగంటలోపు నూరు శాతం పోలింగ్ పూర్తయితే బ్యాలెట్ బాక్సులు సీల్ చేయవద్దని ఫారాలు నింపరాదని అన్నారు. ముందే పోలింగ్ అయిందని బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి వారాలు నింపితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటినుండి ఫలితాలు ప్రకటించేటప్పుడు ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యేంతవరకు వీడియోగ్రఫీ చేయాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక విషయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను కలెక్టర్ ఎన్నికల అధికారులకు వివరించారు. సూర్యాపేట జిల్లాలో తుది విడత పోలింగ్ ఏడు మండలాల్లో జరుగుతున్నందున 1,92,617 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుషులు 93658 మంది ఓటర్లు మహిళలు 98,952 మంది ఇతరులు ఏడుగురు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నల్లగొండ జిల్లాలోని మూడవ విడతలో పోలింగ్ జరిగే తొమ్మిది మండలాలలో 2,60,316 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుషులు 1,30,187 మంది, మహిళలు 1,30,109 మంది ఇతరులు 20 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రెండు జిల్లాల్లో తుది విడత పోలింగ్ పకడ్బందీగా నిర్వహించి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఒకవైపు జిల్లా కలెక్టర్లు మరోవైపు జిల్లా ఎస్పీలు తగిన చర్యలను తీసుకుంటున్నారు. పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు.



## ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి కృషి

**-మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు రూ.8500కోట్లు ఆదా చేసిన మహిళలు**

**-నిబంధనలు అతిక్రమించే ప్రైవేటు ట్రావెల్స్‌పై చర్యలు**

**-ఆర్టీసీ ఎం.డీ వై.నాగిరెడ్డి**

**భద్రాచలం,ప్రభాతవార్త :**

ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి కృషి చేస్తామని ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భద్రాచలం టీజీఆర్టీసీ డిపోను సందర్శించారు. ఆర్టీసీ ఆవరణం వద్దకు చేరుకున్న ఎండీ ఆర్టీసీ ఉమ్మడి జిల్లా అధికారులు, డిపో మేనేజర్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. డిపో పరిసరాలను పరిశీలించారు. అనంతరం డిపోలో గల రిపేర్ షెడ్‌ను సందర్శించారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ .. భద్రాచలం డిపో వద్ద 84 బస్సులు, అదనంగా 23 బస్సులు నడిపిస్తున్నామని, అదేవిధంగా కొత్తగూడెం, ఖమ్మం, ఇతర రాష్ట్రాల నుంచి కొన్ని వందల బస్సులు భద్రాచలం ఆర్టీసీ డిపో మీదుగా నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలు పొందుతున్నారని, వీరిలో 75 శాతం మహాలక్ష్మీ పథకం కింద మహిళలు వినియోగించుకుంటున్నారని, మహాలక్ష్మీ పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలు ఒక రోజుకు రూ.40 లక్షల నుంచి రూ.45లక్షల వరకు ఆదా చేస్తారని, ఇప్పటి వరకు రూ.8500ల కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని తెలియజేశారు. గత రెండు సంవత్సరాలలో 2500ల నూతన బస్సులను కొనుగోలు చేశామని, సెర్ఫ్‌గ్రూప్‌ల ద్వారా 600ల బస్సులు నడిపిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కలుపుతూ 800ల ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, అదే తరహాలో రూరల్ ప్రాంతాల్లో కూడా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. సకాలంలో కౌటింగ్ పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు జిల్లాలోని 80 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మిగిలిన వాటిలో వీడియోగ్రఫీ చేయిస్తున్నామని తెలిపారు. ఎంపీడీవోలు ఎస్టీవోలో జమ చేసే వరకు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు ఎక్కువ సిబ్బందిని నియమించడం జరిగిందని ఎన్నికలను నియమ నిబంధన ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు 269 కేంద్రాలలో 2206 వార్డులలో జరగనున్నాయి. ఇందులో ఏడు వార్డులకు ఎలాంటి నామినేషన్లు రాలేదని అధికారులు తెలిపారు. 42 గ్రామపంచాయతీలు, 596 వార్డులు ఏకగ్రీవమయ్యాయని వెల్లడించారు. కాగా 227 గ్రామపంచాయతీలకు, 1603 వార్డులకు పోలింగ్ జరగనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. 226 పోలింగ్ లోకేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 81 మంది స్టేజి వన్ ఆర్ వో లు, 9 మంది ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్లు ,స్టేజ్ 2 ఆర్ వోలుగా 300 మందిని నియమించడం జరిగిందని తెలిపారు.52 మంది జోనల్ ఆఫీసర్లు, 83 మంది రూట్ ఆఫీసర్లు, 2647 మంది పిఓలు,2959 మంది ఇతర పిఓ లను నియమించామని, 236 గ్రామ పంచాయతీలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 89 మైక్రో అబ్జర్వర్లను నియమించామని కలెక్టర్ వెల్లడించారు.2647 బ్యాలెట్ బాక్స్ లు , 227 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు.

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు 40 మంది జిల్లా అధికారులను సైతం నియమించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, కొండ మల్లేపల్లి ప్రత్యేక అధికారి విజయేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ఏర్పాటుకు 165 మంది పోలీస్ తో కట్టుదిట్టమైన బందోబస్తు

**ఏసీపి వసుంధర యాదవ్**

**సత్తుపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**



సత్తుపల్లి డివిజన్లో బుధవారం జరగనున్న సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల గాను డివిజన్ వ్యాప్తంగా 165 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. ఈ మేరకు డివిజన్ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్దకు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ఓటర్లకు భంగం కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాల్లో కట్టిదిట్టమైన ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు గ్రామాల్లో శాంతిభద్రతల పర్యవేక్షి ంచడానికి డివిజన్ వ్యాప్తంగా 164 మంది పోలీస్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆమె తెలిపారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి ఒంటిగంట వరకు జరిగే ఈ పోలింగ్, అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సర్పంచి, వార్డు సభ్యుల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా అయ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లుఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా ఈ పోలింగ్ ఏర్పాట్లకు అడిషనల్ డీసీపీ ఒకరు, ఇద్దరూ ఏసీపీలు నలుగురుసిఐలు ,12 మంది, ఎస్ఐ లు, ఏఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు ,పోలీస్ కానిస్టేబుల్ ,హోంగార్డులు, 145 మంది, నియమించారు. వీరితోపాటు స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ 1, స్ట్రైకింగ్ పో ర్సులు నాలుగు, ఏడు రూటు మొబైల్స్, లను ఏర్పాటు చేసినట్లు ఏసిపి వసుందర యాదవ్ తెలిపారు. ఈ మేరకు పోలింగ్ విధి నిర్వహణకు వచ్చిన సిబ్బందికి ఏసిపి వ సుందర యాదవ్ మంగళవారం తగు సూచనలు ఇచ్చారు.

## ఓటు దుర్వినియోగానికి పాల్పడితే జైలు శిక్ష తప్పదు

**(మొదటి పేజీ తరువాయి..)**

పేపర్లను ముట్టరాదని ఆయన స్పష్టం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ విడతలో పోలింగ్ జరగనున్న అడ్డగూడూరు, మోత్కూరు, మోటకొండూర్, గుండాల, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.బ్యాలెట్ పేపర్‌ను చించడం, దాచడం లేదా పోలింగ్ కేంద్రం నుంచి బయటకు తీసుకువెళ్లడం వంటి అక్రమాలకు పాల్పడితే పంచాయతీ రాజ్ చట్టంలోని నిబంధనల ప్రకారం కఠిన శిక్షలు తప్పవని హెచ్చరిస్తూ, అందరూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## శాంతియుత ఎన్నికలే లక్ష్యం

**అడిషనల్ డీసీపి రామానుజం**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

శాంతియుత ఎన్నికలే లక్ష్యంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతలు నిర్వహించాలని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు.ఏన్కూరు మండలం పరిధిలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది విధివిధానాలపై అవగాహన కార్యక్రమం ఏన్కూర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ....గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిరక్ష్య్లం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## కళ్యాణానికి సిద్ధం అవుతున్న ఉత్తరగిరీశ్వరుడు

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16



మాంద్ర కక్కిరేణి శివార్లలో స్వయంబు శ్రీ శ్రీ ఉత్తరగిరికరుణాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో ఈ నెల తేది:30122025 మంగళ వారంనాడు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారి కళ్యాణం ఉన్నది కావున భక్తుల సౌకర్యం కొరకు రోడ్డు వేపియాడం జరుగుతుంది. పోయిన సంవత్సరం రోడ్డు గుట్ట దగ్గర వరకు పోయినది. ఈసంవత్సరం గుట్ట మీది వరకు మల్లె బోయిన చంద్రమ్మ అయ్యన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మల్లె బోయిన రమేష్ మత్స్యగిరి వారు పూర్తిగా గుట్ట మీదకు రోడ్డు వేపిస్తున్నారు. ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యులు కరుణా శ్రీ దంపతులు పూజ చేసి ప్రారంభం చేసిన్నారు. అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు మాట్లాడుతూ రోడ్లుపూర్తిగా చేస్తున్నందుకు మల్లె బోయిన రమేష్ మత్స్యగిరికి స్వామి అనుగ్రహం ఎల్ల వేళలా ఉంటుంది అని తెలుపుచున్నారు. ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ ఉత్తర గిరి కరుణాలక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా జరుగుతుంది అని మాంద్ర కక్కిరేణి ఉత్తటూరు పిల్లిగూడెం తిరుమలగిరి తమ్మల గూడెం చుట్టు ఉన్న గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో రావాలి అని కోరారుఈ కార్య క్రమం లో మల్లె బోయిన రమేష్ జేసిపి బోడ రాజు ఆగు యాదయ్య రమేష్ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమాల కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై తన జీవితాన్ని అంకితం చేసిన విద్యార్థి ఉద్యమ నేత, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ప్రధాన గేటు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఓయూ వేదికగా అనేక ఉద్యమాలు నిర్వహించి, జైలు జీవితాన్ని కూడా అనుభవించిన ఉద్యమ కెరటం గాదరి కిషోర్ కుమార్. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఎం జి యూనివర్సిటీలో బీ ర్ స్ వి నాయకులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ ర్ స్ వి రాష్ట్ర కార్యదర్శి గాద శివకుమార్,యూనివర్సిటీ అధ్యక్షులు వాడపల్లి నవీన్, అశోక్, దినేష్, చంటి తదితర నాయకులు పాల్గొని కిషోర్ కుమార్ ఉద్యమ జీవితం, విద్యార్థుల పట్ల చేసిన సేవలను కొనియాడారు.

## రామప్ప దేవాలయంను దర్శించుకున్న పరదేశీయులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయం ను మంగళవారం నార్వే, అమెరికా, దేశాలకు చెందిన కట్రీస్ ఆర్ మదర్వేల్, రాధవన్, భుపేందర్ కత్రీ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ విశిష్టత గురించి స్టేట్ గైడ్ కరుణానిధి, టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు. ఈ సందర్భంగా విదేశీయులు మాట్లాడుతూ అలనాటి కాకతీయుల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయం ఈనాటి తరానికి ఆదర్శనీయమన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు, వారి వెంట టూరిస్ట్ పోలీస్ లు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## గడపగడపకు వందనాలు

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16



స్థానిక సంస్థలలో భాగంగా ఈనెల 11న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇల్లెందుల లింగస్వామి. బీ ఆర్ఎస్ అభ్యర్థిపై అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం తన గెలుపుకు ప్రతి గడప ప్రతి వ్యక్తి నన్ను గెలిపించడం కొరకు కృషి చేశారని. ఈ సందర్భంగా తాను గడపగడపకు వందనాలు తెలుపుతూ ప్రతి ఒక్కరికి వందనాలు చేస్తూ మీరు పెట్టుకున్న నమ్మకాన్ని మమ్ము చేయనని ప్రతి ఒక్కరికి న్యాయం చేయడానికి కృషి చేస్తానని. గ్రామ అభివృద్ధికి నాతోపాటు మీరు కూడా తోడుండాలని కోరారు. ఎవరికైనా ఇబ్బంది ఉంటే సొంతగా నా దగ్గరికి వచ్చి సమస్యని తెలిపితే ప్రత్యక్షంగా పాల్గొని సమస్య తీర్చడానికి కృషి చేస్తానని. మధ్యలో దళారుల వ్యవహారాన్ని స్వస్తి చెప్పాలని ఆయన అన్నారు. నాకు ఎల్లవేళలా తోడు ఉండి నా విజయానికి పాలుపంచుకొని కృషిచేసిన వడ్డే భూపాల్ రెడ్డి. ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా తెలిపినారు. నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నాయకులకు ప్రజాప్రతినిధులకు తోటి సోదరులకు ప్రత్యేక అభినందనలని ఆయన అన్నారు.

## ఘనంగా శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి రెండో బ్రహ్మోత్సవాలు..

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16



అనంత స్వర్ణ గిరి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారి దేవా లయం మరియు మహా లక్ష్మి దేవాలయం అమ్మవార్ల రెండో బ్రహ్మోత్స వాలు ఘనంగా నిర్వహించారు. రావన్నపేట నార్కట్పల్లి మండల శివారులో మాంద్ర చిన్న తుమ్మలగూడెం శివారులలో ఉన్న అనంత స్వర్ణ గిరి దేవా లయంలో బ్రహ్మోత్స వాలను ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఉంద్రా లింగారెడ్డి భాగ్యమ్మ. హోమాలు వ్రతాలు అభిషేకాలు స్వామివారికి సుప్రభాత సేవలు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి భాగ్యమ్మ మాట్లాడుతూ. స్వామి వారిని అమ్మవారిని కోరుకున్న కోరికలు నెరవేరుతాయి అని ఎంతోమంది నమ్మి కానీ ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం ఎల్లవేళలా నిర్వహించ బడునని అదేవిధంగా ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన అన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పూజలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16** నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎల్లారెడ్డి గూడ గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఇల్లందుల లింగస్వామి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామిని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అయ్యప్ప భక్తులకు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందుల లింగస్వామి మాట్లాడుతూ. దేవుడి కృప లేనిది ఏదీ జరగదని నా గెలుపుకు దేవుడు అనుగ్రహం ఉందని మిత్రుడు వడ్డె భూపాల్ రెడ్డి సహకారంతో ఘనవిజయం సాధించానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ బిల్లీ వెంకన్న గురుస్వామి వడ్డే భూపాల్ రెడ్డిని ఇల్లందుల లింగస్వామి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామి వారి శేష వస్త్రాలను తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవాలయా అభివృద్ధికి తోడ్పడాలని వారిని కోరారు.






## ఎంఎస్ఎంఈ పరిశ్రమలతో ఉపాధికి బాట

కాశ్యమాన సిలికేట్స్ పరిశ్రమ ప్రారంభం



**చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభి వృద్ధికి బాటలు వేస్తున్నాయని నాబార్డు సీజీఎం బి. ఉదయ్ భాస్కర్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ కె. ప్రతాపరెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన కాశ్యమాన సిలికేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను వారు మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఎంఎస్ఎంఈ రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవ కాశాలు పెరుగుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చలనం వస్తుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి నాబార్డు, బ్యాంకుల సహకారం నిరంతరం ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏజీఎం పి. సమత, ఆర్ఎం ఆశాలత, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నేరడలో 45వ మార్గళి ధనుర్మాస వ్రత మహోత్సవాలు ప్రారంభం

చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :



చిట్యాల మండలం నేరడ గ్రామంలోని శ్రీఆండాళ్ శ్రీఆల్వార్ల సహిత శ్రీసీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో 45వ మార్గళి ధనుర్మాస వ్రత మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు పాండురంగాచార్యులు అర్చకత్వంలో ఉదయం శ్రీగోదా రంగ నాయక స్వాముల వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం సాయంకాల సేవాకాలంలో తిరుప్పావై మొదటి పాశురం విన్నపం, మంగళహారతి, తీర్థ గోష్ఠి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్ధన్, ఆలయ కమిటీ చైర్మన్ పిల్లలమరి లక్ష్మయ్య, కమిటీ సభ్యులు ఆనందం కృష్ణయ్య, చెరుపల్లి గోవర్ధన్ భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసి ఆశీర్వాదం తీసుకున్న సుమలత

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలం పస్రాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన భూక్య సుమలత మంగళవారం పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కని మరియు డిసిసి ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి, వాళ్ళ ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ, మంత్రి సీతక్క అండదండలతో పసర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పిఏసిఎస్ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా అధ్యక్షుడు, దాసరి సుధాకర్, సప్పిడి సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు పార్టీ అండగా ఉంటుంది

**ప్రజాతీర్పును గౌరవించని అధికార కాంగ్రెస్ నాయకులకు రానున్న కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారు**

**మునగాల సర్పంచ్ ఎన్నికపై న్యాయపోరాటానికి సిద్ధం**

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



మునగాల, డిసెంబర్16, ప్రభాతవార్త : మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక విషయంలో గ్రామ ప్రజలు స్పష్టమైన తీర్పుఇచ్చి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ కి ఓట్లు వేసి గెలిపిస్తే, ప్రజా తీర్పుని గౌరవించకుండా అధికార పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ద్వారా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తో రాయబారాలు నడిపి అక్రమ పద్ధతిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుని తారుమారు చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5 ఓట్లతో గెలిచిందని ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, కోదాడ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దని ఓదార్చారు,ఆయన విలేకరుల తో మాట్లాడుతూ మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఒక సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన ఉన్నత విద్యావంతురాలు వేట నాగలక్ష్మి శివాజీకి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల బరిలో నిలపగా, ప్రజలు నాగలక్ష్మి ని ఆదరించారని, 30 ఏళ్లుగా గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన రాజకీయ నేత కబంధహస్తాల్లో ఉన్న మునగాల గ్రామ విముక్తి కోసం ప్రజలందరూ సామూహికంగా చైతన్యవంతమై పెద్ద సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించినప్పటికీ, అధికార బలంతో స్థానిక కాంగ్రెస్ నాయకత్వం తమ పార్టీ అభ్యర్థి గెలుపుని డబ్బు సంచులతో అక్రమంగా కొనుగోలు చేసి అనైతిక మార్గంలో సర్పంచిగా ఎన్నికైనట్లు ప్రకటించుకోవడం ప్రజా తీర్పుని అవమానపరచడమేనని అన్నారు, ఉత్తమ్ ఆదేశాల మేరకే అధికార పార్టీకి అనుకూలంగా ఆర్వో పని చేశాడని స్పష్టమైనది అన్నారు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఫలితాల పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ రికౌంటింగ్ చేయాలని రాతపూర్వకంగా అభ్యర్థించిన కనీసం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిగణలోకి తీసుకోకుండా రీకౌంటింగ్ దరఖాస్తును సైతం తిరస్కరించి దొరసుగా ప్రవర్తిస్తూ దౌర్జన్యంగా పోలీస్ అధికార యంత్రాంగంతో స్థానిక పార్టీ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురిచేసి ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు,

అర్ధరాత్రి వేళ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా గెలిచిన వార్డు మెంబర్లను సమావేశపరిచి ఉపసర్పంచ్ ఎంపిక చేసి అనంతరం సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపాటిప్రమీలఎన్నికైనట్లు ధృవీకరణ పత్రం ఇవ్వడం వరకు కావాలని అధికార పార్టీ ఆదేశాల మేరకు ఆర్వో పనిచేసినట్లుగా తేటతెల్లమైందని ఆయన తెలిపారు, మునగాల సర్పంచ్ ఎన్నిక విషయంలో అధికార పార్టీ నాయకత్వం చేస్తున్న ఆగడాలు జరుగుతున్న పరిణామాలను నియోజకవర్గ ప్రజలు నిశ్చింతగా గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు అధికార పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు , తక్షణమే జిల్లా కలెక్టర్ మునగాల సర్పంచ్ ఎన్నిక కు సంబంధించిన బ్యాలెట్ పేపర్లను మరల లెక్కించాలని, ఎన్నికల నిర్వహణ ఫలితాల ప్రకటనలో జరిగిన అవినీతి అక్రమాలపై, అధికారుల పాత్రపై వాస్తవాలను ప్రజలకు వివరించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపాటి ప్రమీల గతంలోని ముగ్గురు పిల్లల విషయంలో వాస్తవాలను దాచిపెట్టి చట్టాన్ని అతిక్రమించి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి 2006 నుండి2019 వరకుఎంపీపీగా జెడ్పిటిసిగా 15 సంవత్సరాలు పదవిని అనుభవించిన విషయంలో ఆమెపై కేసులు నమోదై ఆమెను కోర్టు పోటీకి అనర్హురాలుగా ప్రకటించి, ఆమెపై 2029 వరకు ఎన్నికల్లో పోటీ చేయొద్దని తీర్పు ఇచ్చినప్పటికీ ఆమె కోర్టు తీర్పును అతిక్రమించి ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లోసర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడంపై కూడా తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు,

ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, తొగరు సీతారాములు, ఎల్పి రామయ్య, దొంగరి శ్రీను, గడ్డం లింగయ్య, వసంత్ కుమార్, అమర్ నాథ్, నాగబాబు, జానీ ,సైదా నల్లపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

**ప్రజలు వర్గ విభేదాలకు, గొడవలకు పోవద్దు.**

**ఓటు హక్కు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి**

**విజయోత్సవ ర్యాలీలు నిషేధం**

**గ్రామాల్లో ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలి**

**రాజకీయాలు శాశ్వతం కాదు, బంధాలు బంధుత్వాలు ప్రాముఖ్యం**





చింతలపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 16 : ప్రశాంత్ ఎన్నికలకు ప్రజలు సహకరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా అన్నారు. మంగళవారం మండలంలోని కిష్టాపురం, పీక్లనాయక్ తండ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిభధనలను, ఆంక్షలు అమలు చేయాలని కోరారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో తప్పుడు సమాచారం వెళ్లకుండా అభ్యర్థులను లెక్కింపు ప్రారంభంలోనే కూర్చోబెట్టుకోవాలని సూచించారు. గ్రామంలో పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ప్రజలు వర్గ వివాదాలకు చోటివ్వొద్దని, గొడవలు తగాదాలు పెట్టుకోవద్దు అని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ఓట్లు పండుగలా నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులంతా ఒక ఊరు వారే కాబట్టి కలిసి మెలిసి ఉండాలి. యువత ఆదర్శంగా ఉండాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు వరుస క్రమంలో నిలబడి అన్నారు, ఎన్నికల అధికారులకు పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదు అని తెలిపినారు. ఆయన వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ సందీప్ రెడ్డి, ఎస్ఐ ఏడుకొండలు, అర్మడ్ ఎస్ఐ లు అశోక్, సాయిరాం, సిబ్బంది ఉన్నారు.

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు : సిపి సునీల్ దత్



కారేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త మండలంలో ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు సమన్వయం పాటించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కారేపల్లిలో పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు మండలాలకు ఎనిమిది మంది ఏసీపీలు, 20 సిఐలు, 87 మంది ఎస్సైలు, 17 వందల మంది సిబ్బందికి బందోబస్తు విధులు కేటాయించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు, ఎస్ఎస్టీ బృందాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నాయని, అన్నారు. సమస్యలను సృష్టించే వారిని ముందస్తు బైండోవర్ చేశామని తెలిపారు.




## ధనుర్మాస వేడుకలు ప్రారంభం



నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త: మండలంలోని సిరిపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ధనుర్మాస వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సుప్రభాతము, అర్చన, కుంకుమ సహస్రనామ, తిరుప్పావై నివేదన, నీరాజనం మంత్రపుష్ప కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వేదాంతం చక్రధరాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లూరి రమేష్ నూతన సర్పంచ్ వెంపటి రామారావు వార్డు సభ్యుడు వెంకట నరసయ్య పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ధనుర్మాస ప్రాధాన్యతను అర్చకులు చక్రధరాచార్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## సంయుక్త కార్యదర్శిగా అనంతరాములు



నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ పెన్షనర్ గుండు అనంత రాములు నియమితులయ్యారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయులుగా సుమారు మూడున్నర దశాబ్దాలు రంగారెడ్డి జిల్లాలో కేతేపల్లి, నడిగూడెం మునగాల మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్ అయ్యారు. గత దశాబ్ద కాలంగా నడిగూడెం మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖకు నియామకమయ్యారు. ఆయన నియామకం పట్ల నడిగూడెం మండల యూనిట్ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్ బాలాజీ, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లు రాంబాబు, దండా శ్యామ్ సుందర్ రెడ్డి , నడిగూడెం మండల శాఖ కార్యవర్గానికి అనంత రాములు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో ఉప సర్పంచ్ లు వీరే

నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త : మండలంలో 16 గ్రామ పంచాయతీల ఉపసర్పంచులను ఎన్నుకున్నారు. బృందావనపురం గ్రామ ఉపసర్పంచ్ గా పుట్టా సైదమ్మ, చాకిరాల యాతాకుల నాగజ్యోతి, చెన్నకేశవపురం కటికల పుల్లయ్య, పీకే పేట దేవ బత్తిని ప్రవీణ్ కుమార్, ఈకే పేట తండా బానోతు ప్రమీల, కాగిత రామచంద్రపురం దోసపాటి రవి, కరివిరాల రణబోతు కృష్ణారెడ్డి, నడిగూడెం ఎలుగూరి నాగరాజు, నారాయణపురం కమ్మల దీపిక, రామాపురం మందుల నాగార్జున, రత్నవరం కుంచెం ఈదమ్మ, సిరిపురం కొత్తపల్లి రమేష్, శ్రీరంగాపురం రెడ్డిపల్లి శ్రీనివాస్, తెల్లబెల్లి నల్లమల వీరబాబు, మల్లాపురం కోట చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాలపురం సంపతి వీరబాబు ఉపసర్పంచ్లుగా ఎన్నికయ్యారు. ఈనెల 20న ఆయా గ్రామాలలో కొత్త పాలకవర్గాలు ప్రమాణ స్వీకారము చేయనున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజాభీష్టం మేరకు పనిచేయండి

**త్రిపురారం,డిసెంబర్ 16. ప్రభాతవార్త:.**

గ్రామ ప్రజలు ఆదరించి అభిమానించి ఆశీర్వదించి సర్పంచిగా అవకాశం ఇచ్చి గెలిపించిన ప్రజల అభీష్టం మేరకు ప్రజ లకు అందుబాటులో ఉంటూ ప్రజా భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి రాజకీయాలకతీతంగా పనిచేయాలని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే, బారాస నియోజకవర్గ ఇన్చార్జి నోముల భగత్ అన్నారు. మండలంలోని రాగడప గ్రామంలో బారాస బలపరిచిన అభ్యర్థిగా విజయం సాధించిన షేక్ సఫియా బేగం గ్రామ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా భగత్ ఆమెను శాలవాలతో సన్మానించి మీపై బారాస శ్రేణులు గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిశారు. శాలవాలతో



సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కలకొండ వెంకటేశ్వర్లు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శిరసావాడ పెద వెంకటయ్య,పులి లింగయ్య, మాజీ సర్పంచి రేవూ రి కోటయ్య, రేవూరి ఏడుకొండలు, పులి లింగయ్య, పులి శ్రీనివాస్, హుస్సేను, జక్కుల సైదయ్య, ఈశ్వర చారి, ఇద్దయ్య, చక్రధర్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన రాఘవపూర్ సర్పంచ్

**బీబీనగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో రాఘవాపురం గ్రామ నూతన సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ పాలకవర్గ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలయచేసి గ్రామ అభివృద్ధి కి సహాయం చేస్తాను అని ఇచ్చారు. సీపీఎం పార్టీకి చెందిన ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్ ను పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ



లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ,మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, రాఘవాపురం మాజీ సర్పంచ్ ,ఉపసర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళ హిజాబ్ ను తొలగించడం నేరం

## నితీష్ కుమార్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**భువనగిరి రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

:అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ముస్లిం మహిళా డాక్టర్ షమా పర్వీన్ హిజాబ్ బుర్ఖాను ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తొలగించడంపై భగ్గుమన్న ముస్లిం సంఘాలు.ప్రజా స్వామ్యం లో ఉత్తమమైన స్థానంలో ఉండి రాజ్యాంగానికి విరుద్ధంగా మహిళను అగౌరవ పరచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద నితీష్ కుమార్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నితీష్ కుమార్ పై కేసునమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని హెచ్చరించారు. రాష్ట్రపతి



ద్రౌపతి ముర్ము కలగ చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని, దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు ఖండించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ముస్లిం జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# రుచికరంగా ఆహారంతో పాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**మిర్యాలగూడ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

దామరచర్ల మండలంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల బొత్తల పాలెం బాలికల హాస్టల్ ను మంగళవారం జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించిన డీఈవో అవసరమగు వసతులు కొత్త ఫ్యాన్లు ఎలక్ట్రిసిటీ సౌకర్యం, నీరు వేడి చేసే హీటర్లను ఏర్పాటు చేసేందుకు, ప్లేట్లు గ్లాసులు సమకూర్చుటకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. చలికాలం లో అందించే ఆహార పదార్థాలు వేడివేడిగా ఉండాలని మెనూ ప్రకారం రుచికరంగా ఆహారం అందించాలని ఆదేశించారు. మల్టీ పర్పస్ వర్కర్ల మధ్య పని విభజన చేసి మూత్రశాలలు శుభ్రపరచడం వంటగది పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని



పేర్కొన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థుల తరగతులను పరిశీలించి భౌతిక రసాయనిక శాస్త్రాలలో విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను అడిగి



తెలుసుకుని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రపంచీకరణలో భాగంగా విద్యార్థుల గణిత భౌతిక రసాయనిక శాస్త్రాల నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని ఆదేశించారు. స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల బోధనా ప్రణాళికలను పరిశీలించి ప్రతి విద్యార్థి తరగతి వారి సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా ఖాన్ అకాడమీ ఫిజిక్ వాలా కార్యక్రమాల ద్వారా ఆంగ్లము గణిత భౌతిక రసాయన కృత్యాలు ప్రతిరోజు నిర్వహించే విధముగా పర్యవేక్షణ చేసి ప్రోత్స హించాలని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉదయం సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించే విధంగా ఈనెల చివరి నాటికి సిలబస్ పూర్తి చేసి పునరాభ్యాసనం చేయించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధపరచుకోవాలని ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి, విజయదుర్గ లలిత తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ వార్త

# ప్రథమ పౌరుడు ఎవరో...

**నేడే తుది విడత పంచాయతీ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**114 సర్పంచ్ స్థానాలకు 338 మంది అభ్యర్థులు, 993 వార్డు స్థానాలకు 2395 మంది అభ్యర్థులు బరిలో..**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామ పరిపాలనకు దిశానిర్దేశం చేసే 'ప్రథమ పౌరుడు' ఎవరో తేల్చే కీలక ఘడియ నేడే వచ్చింది. జిల్లాలో తుది విడత పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరిత వాతావరణంలో జరుగుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగనుంది. ప్రజాస్వామ్య పండుగగా భావించే ఈ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు.

**పోలింగ్‌కు సర్వం సిద్ధం.**

.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లు, సీల్స్, పోలింగ్ రిజిస్టర్లు తదితర సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకుంది. సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయగా, సున్నిత గ్రామాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు.

**హోరాహోరీ పోరు.**

.ఈ తుది విడతలో 114 సర్పంచ్ స్థానాలకు 338 మంది అభ్యర్థులు, 993 వార్డు స్థానాలకు 2,395 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఒక్కో స్థానానికి ముగ్గురు, నలుగురు అభ్యర్థులు పోటీ పడుతుండటంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. కొన్ని గ్రామాల్లో కుటుంబాల మధ్యే పోటీ ఉండగా, మరికొన్ని చోట్ల పార్టీ మద్దతులతో పోరు తీవ్రమైంది.

**ఓటర్ల తీర్పే తుది.**

.అధికారులు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అన్ని చర్యలు చేపట్టారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలే ఓటర్ల నిర్ణయానికి కీలకంగా మారనున్నాయి.గ్రామానికి నాయకత్వం వహించే 'ప్రథమ పౌరుడు' ఎవరో నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పే తుది. మధ్యాహ్నం ఒంటిగంటకు పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేపట్టనుండగా, ఫలితాలపై గ్రామాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**నూతనకల్... 16 ప్రభాతవార్త..**



మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ వార్డ్ నెంబర్ సూరారపు లక్ష్మయ్య తో పాటు లింగాల నగేష్ సూరారపు మహేష్ ఏనుగు తల నరేష్ ఏనుగు తల పవన్ ఏనుతల మహేష్ నాయకులు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు గ్రామాలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని మళ్లీ కోరుకుంటున్నారని అందుకే అత్యధికంగా వార్డ్ సభ్యులు సర్పంచులు బిఆర్ఎస్ తరఫున గెలుపొందారని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగరాజు అంజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణితో ఏడేళ్ల అనుబంధానికి బాలరాం వీడ్కోలు

### కార్మికులు, అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు ..

. గోదావరిఖని, ప్రభాతవార్త:

.... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో తన ఏడేళ్ల అనుబంధానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ప్రేమపూర్వకంగా వీడ్కోలు పలికారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సరం సందర్భంగా కార్మికులు, నావర్క్ జర్స్, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఏడేళ్ల కాలంలో తనపై చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగ సందేశం విడుదల చేశారు.137 ఏళ్ల సింగరేణి ప్రస్థానంలో లక్షలాది మంది కార్మికులు సంస్థ అభివృద్ధికి తమ శ్రమను అంకితం చేశారని పేర్కొన్నారు. అలాంటి సంస్థకు సేవ చేసే అవకాశం లభించడం తన జీవితంలో గొప్ప గౌరవమని చెప్పారు. వివిధ హోదాల్లో పనిచేస్తూ సింగరేణి తల్లి సేవలో భాగస్వామ్యం కావడం తనకు లభించిన అదృష్టమని తెలిపారు.సింగరేణి ఆర్థిక స్థితిగతుల బలోపేతం, కార్మిక సంక్షేమం పెంపుపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. 13 దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికే పరిమితమైన సంస్థను విభిన్న రంగాల వైపు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఫలితంగా సింగరేణి జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతోందని అన్నారు.ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభం, రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం, కర్ణాటకలో బంగారం-రాగి గనుల అన్వేషణ లైసెన్సుల సాధన వంటి చారిత్రక విజయాలను ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రపంచంలోని పలు దేశాల్లో సింగరేణి కార్యకలాపాలు విస్తరించనున్నట్లు తెలిపారు.బొగ్గు రంగంలో మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించినట్లు చెప్పారు. 5,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. సింగరేణి భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసేలా విజన్ డాక్యుమెంట్ 2030-2047 రూపొందించినట్లు తెలిపారు. అంతర్జాతీయ విస్తరణకు బాటలు వేయడానికి సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.తన పదవీకాలంలో సింగరేణి గణనీయమైన పురోగతి సాధించిందని వెల్లడించారు. సంస్థ టర్నోవర్ 61.7 శాతం పెరిగి రూ.37 వేల కోట్లకు, స్థూల లాభం 197 శాతం వృద్ధితో రూ.28,456 కోట్లకు, నికర విలువ 186 శాతం పెరిగి రూ.24,100 కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. సంస్థ చరిత్రలోనే అత్యధిక లాభం నమోదుకావడం అందరికీ గర్వకారణమన్నారు.కార్మికుల హృదయాల్లో తనకు లభించిన స్థానం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రమాదాల తగ్గింపు, మహిళా సాధికారత, యువ కార్మికుల్లో ప్రేరణ నింపే కార్యక్రమాలు తనకు సంతృప్తినిచ్చాయని అన్నారు. ఈ విజయాలకు డైరెక్టర్లు, జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమిష్టి కృషే కారణమని స్పష్టం చేశారు.తనకు సీఎండీగా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గానికి, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణతో పాటు ఒడిశా, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల ప్రజాప్రతినిధుల సహకారాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.సింగరేణి ఒక గొప్ప కుటుంబమే కాకుండా అద్భుతమైన పాఠశాల అని పేర్కొన్న బాలరాం, ఇక్కడ పొందిన అనుభవం తన జీవితాంతం తోడుంటుందని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు, గనుల ప్రమాదాలు, బొగ్గు మార్కెట్‌లో పోటీ వంటి సవాళ్లను అధిగమిస్తూ సింగరేణిని ముందుకు నడిపినట్లు చెప్పారు.సింగరేణితో తన ఏడేళ్ల అనుబంధం మరచిపోలేని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతుందని పేర్కొంటూ, సంస్థ అంతర్జాతీయ వేదికపై దేశ పతాకాన్ని ఎగురవేసే రోజు ఎంతో దూరంలో లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. "జై సింగరేణి.. జై తెలంగాణ.. జైహింద్.. జైభారత్" అంటూ వీడ్కోలు సందేశాన్ని ముగించారు.

# సాగర్ కాలువలో పడి యువ రైతు మృతి

కొండిజర్ల డిసెంబర్ 16 ప్రభాత వార్త :

ప్రమాదవశాత్తు సాగర ప్రధాన కాలంలో పడి ఓ యువ రైతు మృతి చెందిన దురదృష్టకర సంఘ టన మండల పరిధిలోని ఎల్లన్న నగర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం. గ్రామానికి చెందిన వల్లెపు నరసింహారావు(వయసు 38) అనే యువరైతు విద్యుత్ మోటరుతో మొక్కజొన్నకు నీళ్లు పెట్టే ప్రయత్నంలో సర్వీస్ వైరుతో మోటరుకు విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో సర్వీస్ వైరు కాళ్లకు చుట్టుకుని ప్రమాదం శాత్తు సాగరు కాలవలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి గౌతమ్ చైతన్య శశి అనే ముగ్గురు పిల్లలున్నారు.

# స్లాట్ బుక్ కాకపోతే పత్తి అమ్ముడే కాదు

### కపాస్ కిసాన్ యాప్ రైతులకు శాపంగా మారిందని ఆవేదన



మర్రిగూడ:డిసెంబర్ 16 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. మాల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని చింతపల్లి, మర్రిగూడ మండలాల మిల్లులు యాప్‌లో చూపిస్తున్నప్పటికీ, స్లాట్ బుక్ కాకపోవడంతో రైతులు పత్తి విక్రయించలేని పరిస్థితి నెలకొంది. పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చినా స్లాట్ లేకపోవడంతో కొనుగోలు జరగక రైతులు వెనుదిరగాల్సి వస్తోంది. జనవరి 9వ తేదీ వరకు స్లాట్లు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చిన సమయంలో విక్రయం జరగకపోవడంతో ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతోందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, స్లాట్ బుకింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరిపించాలని రైతులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని కలిసిన సర్పంచ్ పాల్వాయి



చండూరు రూరల్,16 డిసెంబర్, ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల ఇడి కూడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనకు మద్దతు ఇచ్చి విజయం చేకూర్చినందుకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని , ఇడి కూడా గ్రామ సర్పంచ్ పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, అయినను సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల లింగయ్య యాదవ్, పాల్వాయి శంతన్ రెడ్డి, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం వైభవంగా మెట్ల పూజ

మంథని ప్రభాతవార్త;

స్వామియే శరణం శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషతో పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయం ప్రాంగణం మారు మ్రోగింది. మంగళవారం అయ్యప్ప భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో మెట్ల పూజ నిర్వహించారు. పట్టణంలోని సత్యసాయి నగర్ కు చెందిన పాత శివాని సంతు దంపతుల ఆధ్వర్యంలో మెట్ల పూజను వైభవంగా నిర్వహించారు. గురు స్వామి భద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ మెట్ల పూజలో పట్టణంలోని అనేకమంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప భక్తులతో పాటు పలువురికి అన్నదానం చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు కలిసిన సూరయ్యపల్లి సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త;

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా మంథని మండలం సూరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు మంగళవారం కలిశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సూరయ్య పల్లి గ్రామం నుండి ఘన విజయం సాధించిన అనంతరం ఆయన గ్రామస్తులు పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నాగరాజు ను అభినందించారు గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుడు ఆరేళ్ల కిరణ్ గౌడ్ , మాజీ సర్పంచులు ఆకుల కిరణ్ భీముని స్వామి,ఉప సర్పంచ్ ఆరెల్లి సుచిత వరుణ్ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

# నామపురం సర్పంచ్ రాములు, వార్డు మెంబర్లకు సన్మానం

మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 16 ప్రభాత వా



నామపురం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సర్పంచ్ రాములుతో పాటు వార్డు మెంబర్లను ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, నామపురం గ్రామ ప్రజలు తమపై చూపిన అపారమైన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్, వార్డు మెంబర్లు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని అభినందనలు తెలిపారు.

# టైక్వాండో ప్రేరణాత్మక మూవీ గోల్డ్

మర్రిగూడ డిసెంబర్ 16 ప్రభాతవా



దామెర భీమనపల్లి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ లక్ష్యసాధన చేయాలనే ఉద్దేశంతో దామెర భీమనపల్లి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం టైక్వాండో ఆధారిత ప్రేరణాత్మక చిత్రం "గోల్డ్ ను ఉపాధ్యాయులు డిజిటల్ టీవీ ద్వారా ప్రదర్శించారు. ఈ సినిమా విద్యార్థుల్లో ఉత్సాహం, ఆసక్తిని పెంపొందించింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ మాట్లాడుతూ జీవితంలో ఎంతటి కష్టాలు ఎదురైనా దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని ఎలా సాధించాలో ఈ సినిమా ద్వారా విద్యార్థులు అవగాహన పొందారని తెలిపారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు.టైక్వాండో యుద్ధకళల్లో ఒకటిగా, ఆత్మరక్షణ విద్యలో కీలక పాత్ర పోషిస్తుందని, పాఠశాల స్థాయి నుంచే ఈ క్రీడను నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఒలింపిక్స్‌లో కూడా టైక్వాండోకు విశేష ప్రాధాన్యత ఉందని, ప్రభుత్వ ఉద్యోగాలలో ఈ క్రీడకు 2 శాతం రిజర్వేషన్ ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవరావు, ఫరంగీ, వెంకయ్య, కొండ శ్రీనివాస్, మీనాతో పాటు టైక్వాండో నల్లగొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నాగవల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ని సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



చండూరు రూరల్ ,16 డిసెంబర్ ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల చామలపల్లి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన, బిజెపి మండల అధ్యక్షులు ముదిగొండ రామాంజనేయులుని మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

డిండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త,



డిండి మండల పరిధిలో బుధవారం జరుగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల తహశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో యస్.పి.వెంకన్న మంగళవారం తెలిపారు. మండలంలోని మొత్తం 39 గ్రామ పంచాయితీలలో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన 35 గ్రామ పంచాయితీల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి మొత్తం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో విధుల నిర్వహణకు స్టేజ్2 పోలింగ్ అధికారులు, ఓపీఓలు, మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు వివరించారు. అదనంగా పర్యవేక్షణ కోసం



జోనల్ అధికారులను నియమిం చారు. పోలింగ్ సిబ్బంది రవాణా కోసం వివిధ రూట్లలో ప్రైవేట్ స్కూల్ బస్సులను ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది మంగళవారం ఆదర్శ పాఠశాలకు చేరుకుని రిపోర్ట్ చేసి, అనంతరం పోలింగ్ సామగ్రిని స్వీకరించి పోలీసులు ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తుతో ఆయా గ్రామాల పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారని వారు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యాలు ఎదురుకాకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. మంగళవారం సాయంత్రం నుంచే అన్ని పోలింగ్ కేంద్రాలను పోలీసులు తమ ఆధీనం లోకి తీసుకున్నారు. మండలంలో 35 గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులకు తోపాటు వార్డు అభ్యర్థులు బుధవారం జరిగే ఓటింగ్ ద్వారా తమ అదృష్టాన్ని పరీక్షించు కోనున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పాఠం.. ప్రజాస్వామ్యానికి తొలి అడుగు

### పల్లె పాలనపై విద్యార్థుల్లో

### ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో పాఠ్యాంశం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. ఇప్పటికే తొలి, రెండో విడత పోలింగ్ పూర్తయింది. నేడు మూడో విడత పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో పల్లె పాలన ప్రాధాన్యతపై అందరూ చర్చించుకొంటున్నారు. విద్యార్థి స్థాయి నుంచే పంచాయతీ పాలనపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రం పాఠ్య పుస్తకంలో 13వ పాఠ్యాంశంగా (113వ పేజీలో) గ్రామ పంచాయతీ పేరుతో పాఠం పొందుపరిచారు. ఏడు పేజీల్లో పొందుపరిచిన ఈపాఠ్యాంశంలో పంచాయతీ వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక పదాలు వాటి నిర్వచనాలను స్పష్టంగా వివరించారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, ఎన్నికలకు గుర్తుల కేటాయింపు, సర్పంచులు, వార్డు సభ్యుల అధికారాలు, విధులు, బాధ్యతలు, ప్రజల కర్తవ్యం, ప్రజాస్వామ్యం తదితర విషయాలను విద్యార్థులకు సులభంగా అవగాహన కల్పించేలా పాఠ్యాంశంలో చేర్చారు.

### ఓటు హక్కు నుంచి పాలన వరకు

గ్రామసభ నిర్వహణ, సమావేశాల ప్రాధాన్యత, సమస్యల పరిష్కారం, పౌరుల బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా వివరాలు పొందుపర్చారు. గ్రామపంచాయతీలకు ఆదాయం, వ్యయం, పన్నుల రకాలు, సర్పంచి కృషి చేస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చు అన్న సూచనలు కూడా పాఠ్యాంశంలో ఉన్నాయి. గ్రామపంచాయతీల పాలనపై ఈ విషయాలపై విద్యార్థులు తెలుసుకుని అవగాహన పెంచుకొని తల్లిదండ్రులకు కూడా వివరిస్తే పల్లెల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కావడంతో పాటు పారదర్శకమైన పాలన సాధ్యమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### పాలకుల బాధ్యతలు తెలుసుకున్నాను

**ద్రారపు కావ్య, ఆరో తరగతి**



గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల బాధ్యతల గురించి పాఠ్యాంశం ద్వారా తెలిసింది. ఎన్నికల విషయమై మొదట్లో నాకు అవగాహన లేదు. పౌరులు ఓటు హక్కు నమోదు చేసుకోవడం, ఓటు వేయడం, సర్పంచులు, వార్డు సభ్యుల అధికారాలు, విధులపై పాఠ్యాంశంలో స్పష్టంగా వివరించారు. ఈ విషయాలను మా కుటుంబ సభ్యులకు వివరించడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించాను.

### ప్రలోభాలకు లొంగొద్దు..స్వచ్ఛందంగా ఓటు వేయాలి

**బొడిగె ఆకాష్, ఆరో తరగతి**



గ్రామ పరిపాలన గురించి పాఠ్యాంశం ద్వారా తెలుసు కున్నాను. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు తీసుకొని ఓటును అమ్ముకోవద్దని పాఠంలో ఉంది. ఈ విషయాన్ని అమ్మానాన్నలకు తెలియజేస్తాను. గ్రామంలోని సమస్యలను ఎలా పరిష్క రించుకోవచ్చు. నిధులు ఎలా వస్తాయి అన్న వివరాల గురించి తెలుసుకున్నాను.

## ముస్లిం సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను : భరత్

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా మైనార్టీ జిల్లా నాయకులు షేక్ సమద్ ఆధ్వర్యంలో భరత్ కుమార్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భరత మాట్లాడుతూ. ముస్లిం సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎలాంటి సహకారమైన అందిస్తానని నేను కులమతాలకు అతీతంగా ఉండి అందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవకే అంకితం గా ఉంటానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జేరిపోతుల భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యాసిన్ ఖాన్ ఇసుఫ్ భాయ్ కరీం ఖాన్ బాబా షర్ఫుద్దీన్ జాన్ ఖాన్ జావిద్ హైమద్ సలీం ఎండి గౌస్ నేహాల్ అతీఫ్ జహంగీర్ ఖాన్ సల్మాన్ ముజీబ్ షకీల్ ప్రసాద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను...

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16



స్థానిక సంస్థలో ఎన్నికలలో భాగంగా అమ్మను బోలు గ్రామాల్లో బీ ఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొంపెల్లి సైదులు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకొని అమ్మనబోలు గ్రామ ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారు కోరిన విధంగా మంచి పరిపాలన ఇస్తానని నమ్మకాన్ని వమ్ము చేయనని సందర్భంగా అన్నారు. సర్పంచిని వార్డు సభ్యులనుని. గ్రామ ప్రజలు నాయకులు ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.




## నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవ చేయాలి

– నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉండి సేవ చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచి బత్తుల లక్ష్మిప్రసన్న నర్సింహాగౌడ్, వార్డు సభ్యులు బొడిగె రాధిక ప్రభాకర్, రత్నం నాగరాజు, బుస్సు వరప్రసాద్‌తో పాటు పార్టీ నాయకులు మంగళవారం నార్కట్‌పల్లిలోని చిరుమర్తిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన ప్రజా ప్రతినిధులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచి, వార్డు సభ్యులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సమిష్టిగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొయగూర నర్సింహ, మాజీ సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకటరెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ చెరుకు మధుసూధన్, గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యుడు బుస్సు భిక్షపతి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మాలదారులకు అన్న ప్రసాద వితరణ



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 16** నకిరేకల్ పట్టణంలో పన్నాల గూడెంలోని శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అయ్యప్ప మాలదారులకు శివ స్వాములకు భవాని స్వాములకు మాలదారుల స్వాములకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అన్నదాన కమిటీ సభ్యులు సంజీవరెడ్డి దయాకర్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపడుతున్నారు మాలాదారులకు అన్న ప్రసాదం అందించే భాగ్యం కేవలం దీక్ష కాల సమయంలోనే కలుగుతుంది కాబట్టి దాతలు ముందుకు వచ్చి ఈ సదా అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు అన్న ప్రసాద వితరణకు దాతృత్వం అందించిన మోదును గూడెం సర్పంచ్ బీరవోలు చంద్రశేఖర్ రెడ్డి. సుకన్య దంపతులు అలాగే చందంపల్లి సర్పంచ్ మాచర్ల యాదగిరి చంద్రకళ దంపతులను మరియు చంద్రశేఖర్ రెడ్డి సుకన్య దంపతుల కు గుడి చైర్మన్ రఘునందన్ రెడ్డి కమిటీ సభ్యులు కలిసి వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రామచంద్ర గురుస్వామి ఆరాల వెంకన్న స్వామి శేషరాజుపల్లి వీరస్వామి సంజీవరెడ్డి స్వామి గోపిశెట్టి గిరి స్వామి సిగ శ్రీనివాస్ స్వామి లక్ష్మీకాంత్ స్వామి తేలు కుంట్ల రాజు స్వామి శ్రీనివాస్ రెడ్డి స్వామి వెంకన్న స్వామి నడికుడి సురేష్ స్వామి బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి స్వామి దయాకర్ స్వామి అన్నదానం చేసిన కుటుంబ సభ్యులకు కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ శరత్చంద్ర. పవార్

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో 163 BNSS (144 సెక్షన్ ) అమలు

పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..

సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత..

విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు .

ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి

ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అలసత్వం వహించవద్దు



**నల్గొండ .ప్రభాతవార్త. ప్రతినిధి డిసెంబర్ 16** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి తెలిపారు. దేవరకొండ నందు సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీపింగ్ కార్యక్రమం లో మాట్లాడుతూ..రేపు 17వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ, చింతపల్లి, కొండమల్లేపల్లి, డిండి, చందంపేట, గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 09 మండలా ల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబం ధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియ జేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయ కూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పార దర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

డీఐజి ఎల్.ఎస్ చౌహన్

ప్రశాంత వాతావరణం లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా పూర్తి భద్రత కల్పించాలని సూచనలు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి నిర్వహించాలి.





**నల్గొండ.ప్రతినిధి ప్రభాతవార్త. డిసెంబర్ 16** గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణం ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రత కల్పించాలని జోన్జు॥ డీఐజి ఎల్.ఎస్. చౌహన్ అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు దేవరకొండలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు. జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజలతో సమన్వయం పెంచుతూ ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# వేణుగోపాల స్వామి వద్దా రిక్వెస్ట్ స్టాప్

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16**

నార్కట్పల్లి మండలంలోని గోపాలపల్లి గ్రామంలో హరిహరులు ఉన్నటువంటి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆర్చి వద్ద రిక్వెస్ట్ బస్సు స్టాప్ ని ఏర్పాటు చేసినట్లు టీఎస్ ఆర్టీసీ తెలిపారు. జాతీయ రహదారిపై ఉన్నటువంటి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వారి దేవా లయం గుట్ట ఉండడంతో ఎంతోమంది నిత్యం భక్తు వస్తూ ఉంటారు వారికి దేవాలయానికి




వెళ్లడానికి జాతీయ రహదారి మార్గమధ్యలో బస్సులను ఆపకపోవడంతో ఇబ్బందిగా ఉన్నదని తెలుసుకొని వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి. కోరిక మేరకు ఆర్టీసీ వారు రిక్వెస్ట్ స్టాప్ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్టీసీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలు భక్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన అన్నారు.

## నల్లగొండ వార్త

# ఎన్పిఎల్6లో జిఎంఆర్॥ బిఎస్ఆర్॥ టీంల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్



**నల్గొండ టౌన్ డిసెంబర్ 16, ప్రమాద వార్త:** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్పిఎల్6 క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహం, ఉత్కంఠ భరితంగా కొనసాగు తున్నాయని నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో టోర్నమెంట్ నిర్వాహకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. గత రెండు వారాల నుంచి జరుగుతున్న ఎన్పిఎల్6 క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. క్రీడాకారులను మరింత ఉత్సాహ పరి చేందుకు బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎన్జీ కళాశాలలో జిఎంఆర్11 వర్సెస్ బి ఎస్ ఆర్11 టీంలో మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ జరుగు తుందని పేర్కొన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఎన్ పి ఎల్6 క్రికెట్ టోర్నమెంట్ ను తిలకించేందుకు ప్రతిరోజు వేల సంఖ్యలో క్రీడాభిమానులు వస్తున్నారని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం కొనసాగుతున్నందుకు కృషి చేస్తున్న ఆర్గనైజర్స్, స్పాన్సర్స్, క్రీడాకారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, బోనగిరి ప్రభాకర్, పాలకూరి శ్రీధర్, రమేష్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పాదం అనిల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**డిండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త,** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం వారం డిండీ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు, వార్డు సభ్యులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ డిండి మండలాన్ని అని విధాలుగా అభివృద్ధి చేస్తామని అందుకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాజకీయాల్లో విలువలు ఉండాలని, గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంని విధ్వంసం చేశా రన్నారు. ఇండ్లు లేని పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిండి లో మల్లేష్, నిరంజన్, సైదా పలువురు పార్టీలో చేరారు. పెండింగ్ లో ఉన్న ఐబి భూముల సమస్య కూడా పూర్తి వేసి తీరుతామని, పంచాయతీలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దు తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోక బి.ఆర్ ఫౌండేషన్ ..ఆధ్వర్యంలో చెర్వుగట్టులో భక్తులకు అన్నదానం

**మోత్కూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త**

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం నాడు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చెర్వుగట్టు దేవాలయానికి వస్తున్న భక్తులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది కి భోజనం ప్యాకెట్లు అందించినట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో నిరుపేదలకు ఎంతోమంది అండగా నిలిచిన కిషోర్ కుమార్ సేవలు నేటికీ తుంగతుర్తి ప్రజలు మర్చిపోలేదని అన్నారు కిషోర్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని



మంగళవారం చెర్వుగట్టులో అన్న ప్రసాదం చేశారు.. బిక్షం నుంచి భోజనం ప్యాకెట్లు అందుకున్న భక్తులు మళ్ళీ బి.ఆర్ .ఎస్. రావాలని గాదరి కిషోర్ కుమార్ ఎమ్మెల్యేగా కావాలని శ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో కోరుకున్నట్లు బిక్షం చెప్పారు. అన్నం ప్యాకెట్లు అందుకున్న భక్తులు తనను కిషోర్ కుమార్ లను నిండా నూరేళ్లుగా సుఖ సంతోషాలలో ఉండాలని ఆశీర్వదించినట్లు బిక్షం తెలిపారు.




# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

జిల్లా కార్యదర్శి జహంగీర్

**భువనగిరి రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**



: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని జిల్లా కార్యదర్శి జహంగీర్ హెచ్చరించారు. మంగళవారం సుందరయ్య భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.గత కొంత కాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ క్రమశిక్షణను ఉల్లంగించిన మంగ నర్సింహులు, బబ్బురి పోశెట్టి లను సిపిఎం పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు జహంగీర్ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో ప్రతి సభ్యుడు పార్టీ నిబంధనలకు లోబడి పనిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

**మోత్కూర్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మోత్కూరు పట్టణం లో తీళిళీ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిశోర్ కుమార్ గారి జన్మదినం సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యకుడు జంగ శ్రీను,మాజీ మార్కెట్ చైర్మెన్ లు తీపిరెడ్డి మేఘారెడ్డి,,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశ్,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,మాజీ రైతు బంధు అధ్యక్షులు కొండ సొమ్మల్లు,దీజులీది సభ్యులు దాసరి తిరుమలేష్ ,జిల్లా నాయకులు మర్రి అనిల్, దబ్బేటి శైలజ,గుంటీ దేవ,కూరెళ్ళ పరమేశ్,సింగిల్ విండో డైరెక్టర్లు పురుగుల మల్లయ్య,సామ పద్మారెడ్డి,జిల్లా యువజన నాయకులు,మొరిగాల శ్రీను, చొల్లేటి నరేష్



,కూరెళ్ళ ఇంద్ర శేఖర్ ,సోషల్ మీడియా కన్వీనర్ పొన్నెబోయిన మచ్చగిరి ,సీనియర్ నాయకులు చేతరాసి వెంకన్న,మొరిగాల వెంకన్న,కోక బిక్షం,కల్వాల శోభన్,కొమ్ము సైదులు ,అన్నందాసు మచ్చగిరి,బందేల శ్రీను,చుక్క అశోక్ ,బుర్ర వెంకన్న,దాసరి నరేష్ ,చుక్క వెంకన్న,మొరిగాల రాజయ్య,చేతరాసి చెంద్రయ్య ,గజ్జెల్లి మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలం, వాసలమర్రి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటు చోరికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను, బిఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులను కలిశారు.ఈ భేటీలో వాసలమర్రి గ్రామానికి సంబంధించిన పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో జరిగిన అవకతవకలపై వివరాలు సమగ్రంగా వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,న్యాయంగా మనమే గెలిచాము. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకొని మిమ్మల్ని సర్పంచ్‌గా తిరిగి



ప్రమాణస్వీకారం చేయిస్తాంమని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.బిఆర్ఎస్ లీగల్ సెల్ ఈ అంశాన్ని న్యాయపరంగా బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపడుతుందని, సంబంధిత ఆధారాలను సేకరించి చట్టపరమైన పోరాటం సాగిస్తామని నాయకులు తెలిపారు.ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తుండగా, వాసలమర్రి గ్రామ ఎన్నికల అంశం రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యం సంతరించుకుంది.

# బి.ఆర్.ఎస్ లో చేరిన 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలు

**రామన్నపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



బోగారం గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ కూనూరు సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సుమారు 300 మంది కాంగ్రెస్ శ్రేణులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో కునూరు సాయికుమార్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు చేయకపోవడంతో వారంతా బి.ఆర్.ఎస్ చేరినట్టు సాయికుమార్ తెలిపారు. అనంతరం చిరుమర్తి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, అంతటి పద్మ రమేష్ గౌడ్, బద్దుల ఉమారమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ ఎం. హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి పోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్ధవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు సూచించారు.మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జరగనున్న మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో, మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ప్రతి ఓటర్ తప్పనిసరిగా రెండు బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారా లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు సక్రమంగా ఓపెన్ అవుతున్నాయా లేదా అన్నదాన్ని ముందుగానే తనిఖీ చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్లను కూడా ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సూచించారు.ఓటర్ లిస్టును డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లోనే పూర్తిగా పరిశీలించి తీసుకెళ్లాలని, పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వెంటనే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం బయట గుర్తులతో కూడిన ఫారం-9ను తప్పనిసరిగా అతికించాలన్నారు.పోలింగ్ పూర్తైన అనంతరం అన్ని పోలింగ్ సామగ్రిని విధిగా రిసెప్షన్ సెంటర్‌లో అందజేయాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. పోలింగ్ సామగ్రిని సర్దుకుని బస్సులు ఎక్కిన సిబ్బందిని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కేంద్రంలో భోజనం చేస్తున్న పీవోలు, ఓపీవోల వద్దకు వెళ్లి భోజనం నాణ్యతపై ఆరా తీసి, భోజనం అనంతరం మరోసారి పోలింగ్ సామగ్రిని సరిచూసుకోవాలని సూచించారు.పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు మొబైల్ ఫోన్లు తీసుకురాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో గుంపులు ఏర్పడకుండా చూడాలని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియను కూడా పకడ్బందీగా నిర్వహించాలని, కౌంటింగ్ మొత్తం వీడియో రికార్డింగ్ ద్వారా జరగాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ సిబ్బంది తప్ప ఇతరులు బ్యాలెట్ పేపర్లను ముట్టుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వీల్లేదన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# సూరే పల్లి సర్పంచ్ కి ఎమ్మెల్యే సన్మానం

**నిడమనూరు ప్రభాతవార్త16**

మండలంలోనిసూరెపల్లి గ్రామానికి చెందిన కొండేటి సుగుణ సైదయ్య ఇటీవల పంచాయతీ ఎన్నికలలో సూ రపల్లి సర్పంచ్ గా గెలుపొందింది. మంగళవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ని నివాసములో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకుందూరు జై వీర్ రెడ్డి కాంగ్రెస్ రెబల్ గా గెలిచిన సూరే పల్లి సర్పంచ్ కొండేటి సుగుణను, ఉప సర్పంచ్ జానపాటి సైదయ్య యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి నాగయ్య, మన్నెపల్లి బాలకృష్ణ, అంబటి నాగేశ్వరరావు, ఆవుల సీతారాములు, ఉప్పు రామకృష్ణయ్య, మన్నేపల్లి కృష్ణ, రాయిన బోయిన కోటేశ్వరరావు, అంబటి కిరణ్, శీలం నాగేశ్వరరావు, కొండేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ విజయంతో కాంగ్రెస్ గెలుపు

మాడుగులపల్లి, డిసెంబర్ 16(ప్రభాత వార్త



స్థానిక సర్పంచ్ ఎన్నికలలో మండలంలోని బొమ్మకల్ సర్పంచ్ అభ్యర్థిగా అతి చిన్న వయస్కు రాలైన బొమ్మకంటి కల్పన కిరణ్, సమీప బిఆర్ ఎస్ అభ్యర్థి పై, 306 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి వారిని అభినందించారు. నా ఎన్నికకు కృషి చేసిన కాంగ్రెస్ పెద్దలు, మీనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ చారి, పాక వెంకటయ్య, గ్రామ ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజామోదం మేరకు అభివృద్ధి చేపట్టాలి



మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, వార్డు మెంబర్లుగా ఎన్నికైన వారు ప్రజామోదం మేరకు గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిచిన బెడుదూరు వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ కొమ్మురాజుల నరసింహ, వార్డు సభ్యులను ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్య యాదవ్, నాయకులు నూది రెడ్డి శేఖర్ రెడ్డి, రెమడాల శ్రీనివాసు, చింతరెడ్డి సైదిరెడ్డి, మచ్చ వెంకన్న, కరుణాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, కాంసాని శ్రీను, రవీందర్ రెడ్డి, జాన్ రెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 21 న టాప్రా జిల్లా మహాసభ

మిర్యాలగూడ డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఈనెల 21న నల్లగొండ జిల్లా టాప్రా మహాసభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ చంద్ర శ్యాంసుందర్ తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టాప్రా నాయకులు జనార్ధన్ రెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.

## ఉచిత విద్యకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

. మిర్యాలగూడ డిసెంబర్ 16 ప్రభాతవార్త



రెండు సంవత్సరాల ఇంటర్ విద్యను ఉచితంగా పొందేందుకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జకాత్ ట్రస్ట్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి నిరంజన్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ జూనియర్ కళాశాలలో రెండు సంవత్సరాల కార్పొరేట్ తరహాలో విద్యాబోధన పొం దేందుకు ఈ దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15 నుంచి జనవరి 15 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ట్రస్టు నిర్వహించే ప్రతిభ పరీక్షలు ఉత్తీర్ణత అయిన వారికి రెండు సంవత్సరాల ఉచిత విద్యతో పాటు ఉచిత భోజనం వసతి కల్పించబడుతుందన్నారు. కళాశాలలో బైపీసీ ఎంపీసీ ఎంఈసి కోర్సులు అందుబాటులో ఉన్నాయని దీనితో పాటు ఐఐటి, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పేద ముస్లిం విద్యార్థులతో పాటు ముస్లిమేతర విద్యార్థులు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.వివరాల కోసం 9866556886 లకు సంప్రదించాలని కోరారు.

## అందరి సమన్వయంతో కాల్వపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త



గ్రామస్తుల, అందరి సమన్వయంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మిర్యాలగూడ మండలం కాల్వపల్లి సర్పంచ్ జక్కుల రమణమ్మ ఎల్లయ్య యాదవ్ అన్నారు. స్వతంత్ర సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు, అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సర్పంచ్ గా గెలిచిన రమణమ్మ ఎల్లయ్య యాదవ్ దంపతులకు యాదవ సంఘం నాయకుల తోపాటు పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## మురగుండ్ల లక్ష్మయ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



మద్దిరాల: డిసెంబర్ 16:ప్రభాత వార్త

:సీనియర్ కమ్యూనిస్టు నాయకులు తుంగతుర్తి మాజీ జెడ్పిటిసి మురగుండ్ల లక్ష్మయ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ము రగుండ్ల లక్ష్మయ్య( 75) గుండెపోటుతో హైదరాబాదులో మృతి చెందారు. వారి మృతదేహాన్ని ఆయన సొంత గ్రామం ముకుందపురం గ్రామానికి తీసుకువచ్చిన సందర్భంగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన మురగుండ్ల లక్ష్మయ్య తన జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేశారని అన్నారు. ముకుందాపురం గ్రామానికి ఉప సర్పంచ్ గా, సర్పంచిగా, ఎంపీటీసీగా, నూతనకల్ వైస్ ఎంపీపీగా, తుంగతుర్తి జడ్పిటిసిగా పనిచేశారని అన్నారు. ముకుందాపురం గ్రామంలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా రైతులను, వ్యవసాయ కార్మికులను కదిలించి అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. పేదలకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ద్వారా 270 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించారన్నారు. దళితులకు70 ఇల్లను భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ద్వారా ఇప్పించారనిఅన్నారు. సిపిఎం పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శిగా20 ఏండ్ల పాటు పనిచేశారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో అనేక ఇబ్బందులు వచ్చినప్పుడు సైతం ప్రజల వైపు గెలిచాడని అన్నారు. జేన్నారెడ్డి భూములు కొన్నవారికి పట్టాలు ఇప్పించాలని అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, మద్దిరాల, తిరుమలగిరి,నాగారం, మండల కార్యదర్శి పోలోజు సైదులు, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, దేవరకొండ యాదగిరి, తుంగతుర్తి మాజీ జడ్పిటిసి తాటి విజయమ్మ, నాయకులు ఒరుగంటి అంతయ్య, అంజపల్లి లక్ష్మయ్య, బొజ్జ శ్రీను, మద్దెల కోటయ్య, శివరాత్రి మల్లయ్య, గాజు గళ్ళ ముత్తయ్య, బండమీది ఎల్లయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



## మాడుగులపల్లి సర్పంచ్ పీఠం కాంగ్రెస్ కైవసం

మాడుగులపల్లి, డిసెంబర్ 16(ప్రభాత వార్త



రెండవ విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మాడు గులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఆరూరి నరేష్ సమీప బిఆర్ఎస్ అభ్యర్థి పై 209 ఓట్ల మెజారిటి తో గెలుపొంది. మాడుగులపల్లి సర్పంచ్ పీఠం కైవసం చేసుకున్న సందర్భంగా, తన ఎన్నికకు, సహకరించిన, నా మీద నమ్మకంతో నన్ను గెలిపించిన మాడుగులపల్లి గ్రామ ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీ, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పెద్దలు గడ్డం వేణుగోపాల్ రెడ్డికి, పుల్లెం ల సైదులు, పుల్లెం ల నర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, కట్టా సిద్దార్థ రెడ్డి, గడ్డం పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పెద్దలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్ లకు సన్మానం


మాడుగులపల్లి, డిసెంబర్ 16(ప్రభాత వార్త



రెండవ విడత స్థానిక ఎన్నికలలో భాగంగా మండలంలోని గండ్రవాని గూడెం లో,బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బొబ్బిలి కావ్య శ్రీనివాస్ లు, సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 123 ఓట్లమెజారిటీతో,5 వార్డులు,ఉప సర్పంచ్ ను గెలుచుకోగా,మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు.పార్టీ కార్యాలయంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ కొణతం కళావతి, వార్డు సభ్యులు, బొబ్బిలి వంశీ, బొబ్బిలి రూప, బొబ్బిలి నాగమ్మ, రేఖ వాణి లకు,శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం లో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు మొదలగువా రున్నారు.

## కమ్యూనిస్టుల కోట కాంగ్రెస్ హస్తగతం

మాడుగులపల్లి, డిసెంబర్ 16(ప్రభాత వార్త



రెండవ విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా, మండలంలోని కమ్యూనిస్టుల కంచు కోటైన పాముల పాడు గ్రామంలో, కాంగ్రెస్ హస్తగతం చేసుకుందని,కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కునుకుంట్ల అంజయ్య సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి పై 47 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. గత 40 సంవత్సరాలనుండి కంచు కోటగా ఉండేదని, బుర్రి దాసు, చిల్లం చర్ల జానయ్య, మదన్ మోహన్ రెడ్డి కుటుంబం తరువాత కునుకుంట్ల అంజయ్య, ఉప సర్పంచ్ యల్క మాధవ రెడ్డి.వార్డు సభ్యులు కునుకుంట్ల చంద్ర కళ, దామెర్ల అశోక్, చింతచర్ల సతీష్, సంధ్యాల సౌందర్య, సబ్బు సంధ్య రాణి ల,గెలుపు తో మరో సారి పాములపాడు లో కాంగ్రెస్ సర్పంచ్ పీఠాన్ని దక్కించుకుందని, ఈ గెలుపుతో గ్రామంలో ఆనందకోలాహలం నెలకొన్నదని, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి తెలిపారు. నా ఈ గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు రావు వెంకట్ రెడ్డి, యాతం కళింగ రెడ్డి, మాంద్ర గిరి, పోలిశెట్టి ఉపెందర్, నిమ్మికంటి నర్సింహ, కాంగ్రెస్ పెద్దలందరికి గ్రామ ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహించాలి

**నేరేడుచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మూడవ విడతగ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ అన్నారు, మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించారు

పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రిని జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలన్నారు, సక్రమంగా బ్యాలెట్ పేపర్ పంపిణీ జరిగిందని ఎండిఓ డిక్లరేషన్ ఇవ్వాలని తెలిపారు, ఈరోజు పోలింగ్ సిబ్బంది జోనల్ ఆఫీసర్ తో వెళ్లి పోలీస్ స్టేషన్ చేరుకొని పోలీస్ స్టేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు, పోలింగ్ సమయం లోపు కేంద్రాలలో ఉన్న ఓటర్లకు టోకెన్లు జారీ చేయాలన్నారు, కొన్నిచోట్ల పోలింగ్ కేంద్రం, లెక్కింపు కేంద్రం వేరువేరుగా ఉన్న ప్రాంతంలో పోలింగ్ పూర్తి కాగానే లెక్కింపు కేంద్రానికి బ్యాలెట్ పేపర్లను పోలీస్ భద్రతతో తరలించాలన్నారు, మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగావీడియో తీస్తూ బ్యాలెట్ బాక్స్ లని తెరిచి లెక్కింపు ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు, కౌంటింగ్ టేబుల్ కు రెండు మూడు అడుగుల దూరంలో అభ్యర్థులు ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు, ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత స్టేజి 2 అధికారులు ఫలితాలు ప్రకటించే ముందు జిల్లా ఎన్నికల అధికారికి గాని జనరల్ అబ్జర్వర్ అనుమతి తీసుకొని ప్రకటించాలన్నారు, ఫలితాలు అనుమతి కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఎన్నికల సెల్ విభాగాన్ని ఏర్పాటు చేసి నట్లు వెల్లడించారు, ఎక్కువ ఓటర్లు ఉన్న దిర్శించర్ల, మేడారం పెంచికల్ దిన్న, చిల్లేపల్లి, తదితర గ్రామాలలో త్వరితగతిన లెక్కింపు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, లెక్కింపు



పూర్తయి ఫలితాలు ప్రకటించాక ఉపసర్పంచ్ ఎన్నిక కోసం నోటీసు జారీ చేసి సంతకాలు తీసుకోవాలన్నారు, సాధ్యమైనంతవరకు అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేయాలని అవసరమైతే రెండవసారి నోటీస్ జారీ చేయాలని అయినా ఎన్నిక నిర్వహించలేని పక్షంలో తదుపరి రోజు ఉదయం నోటీసు జారీ చేసి ఎన్నిక నిర్వహించాలని మూడవసారి కోరం లేకపోయినా ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని పేర్కొన్నారు, ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ అనూష, మండల ప్రత్యేక అధికారి మోహన్ బాబు,తహసిల్దార్ సురగి సైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, ఎంపీఓ నాగరాజుఎస్ ఐ రవీందర్ పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# నేటి పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**నేరేడుచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు కావలసిన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు, మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేశారు, మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా కాగా మిగిలిన 16 గ్రామ పంచాయతీలకు, 168 వార్డులకు గాను 49 వార్డులు ఏకగ్రీవం కాగా 119 వార్డులకు ఎన్నిక జరగనుంది, 17గ్రామపంచాయతీలలో151 పోలింగ్ కేంద్రాల లో ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సర్వం సిద్ధం చేశారు, మండలంలో పురుషులు 9982, మహిళలు 10657 ఓటుహక్కువినియోగించుకోనున్నారు,ఈ ఎన్నికల గాను196 మంది పోలింగ్ ఆఫీసర్లు, 239 మంది పోలింగ్ సిబ్బంది మరో 100 మంది రిజర్వు సిబ్బందిని నియమించారు, ఒక డిఎస్ పి, ఒక సీఐ, నలుగురు ఎస్ఐలు, 7గురు ఏఎస్ఐలు,10 హెడ్ కానిస్టేబుల్, 50 మంది పోలీస్ కానిస్టేబుల్, 23 హోంగార్డులు విధులు నిర్వహించనున్నారు, పోలింగ్ కు కావలసిన



సామగ్రిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామ పంచాయతీలలో ని పోలింగ్ బూతులకు కేటాయించిన సిబ్బందికి అందజేయగా పోలింగ్ సిబ్బంది ఆయా గ్రామాల పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు, మండలంలో ఎన్నికలకు కావలసిన ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారి మోహన్ బాబు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, తహసిల్దార్ సురగి సైదులు, ఎస్ ఐ రవీందర్, ఎంపీ ఓ నాగరాజులు పర్యవేక్షించారు

# శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ లక్ష్యం: ఎస్పీ నర్సింహ

**గరిడేపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

:ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని ఎస్పి సూచించారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలీసులు అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన ప్రాంతాలను విడిచిపెట్టవద్దని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను



క్రమపద్ధతిలో ఉంచాలని ఆదేశించారు. అనుమతిలేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల పరిసరాల్లోకి అనుమతించవద్దని, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఓటర్లు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకువస్తున్నారా అనే అంశంపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమ వాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండలంలో మొత్తం 10 రూట్లు, 26 గ్రామాల్లో 49 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కోదాడ డీఎస్పీ బి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 5 గురు సీఐలు, 9 మంది ఎస్ఐలు, 160 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పీసీలు, హోమ్ గార్డులతో కలిపి మొత్తం 170 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండలంలో సెక్షన్ 144 అమల్లో ఉన్నందున గుమికూడవద్దని ప్రజలకు సూచించారు. పొనుగోడు, వెలిదండ, గడ్డిపల్లి, కుతుబ్షాపురం, గానుగబండ, గారకుంట తండా, కల్మలచెరువు, శీత్ల తండా, సొమ్ల తండా, లుంబ తండా, రాయనిగూడెం, రంగాపురం, కీతవరిగూడెం గ్రామాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ బి. శ్రీనివాస్ రెడ్డి, హుజూర్‌నగర్ సీఐ జి. చరమంద రాజు, మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ నరేష్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు పూర్తయ్యే వరకు 163 సెక్షన్ అమలు :సి ఐ

**హుజూర్ నగర్ క్రైమ్ , ప్రభాతవార్త :**

మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాం తంగా నిష్పక్షపాతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు అందు కు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ' సి ఐ చరమంద రాజు కోరారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని 5 మండలాల్లో ఎన్నికలు జరిగే 118 పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు బి ఎన్ ఎస్ ఎస్ 163 సెక్షన్ (144 ) ,పోలీస్ యాక్ట్ 30 లు అమలు ఉంటాయని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిర్ణయించిన బార్డర్ లు అతిక్రమించి ఓటర్లు మినహా ఇతరులు లోపలికి రావద్దని హెచ్చరించారు. గ్రామాల్లో కూడళ్ల వద్ద నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులు గా ఉండొద్దన్నారు .కర్రలు, ఆయుధాల తో తిరగడం ,ఉద్రిక్తత రేకెత్తించే కార్యక లాపాలు చేయొద్దన్నారు . గెలుపొందిన అభ్యర్థులు ర్యాలీ ల కు అనుమతి లేదని చెప్పారు . అనుమతులు లేకుండా ఊరేగింపులు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టిన గొడవలు సృష్టిస్తున్న సమాచారం వెంటనే పోలీసుల కు సమాచారం ఇచ్చి ఎన్నికలను ప్రశాంతంగా జరపడంలో ప్రజలు సహకరించాలని సిఐ కోరారు .




# పవన పుత్రుడికి పంచామృతాభిషేకాలు

**నేరేడుచర్ల డిసెంబర్ 16 ప్రభాత వార్త**



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కొలువైన వాయు పుత్రుడికి మంగళవారం పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ ఆధ్వర్యంలో ఆవు పాలు, ఆవు నెయ్యి, ఆవు పెరుగు, తేనె, పంచదార వివిధ రకాల పండ్ల రసాలతో వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో అభిషేకాలు అష్టోత్తర పుష్పార్చన పూజలు చేశారు, అనంతరం ఆంజనేయ స్వామిని వివిధ రకాల పూలతో తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు, జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో ఆలయం మార్మోగింది,ఆలయ ధర్మకర్త రాచకొండ రామచందర్ రావు కుటుంబ సభ్యులు ఆలయానికి ఆవును విరాళంగా ఇవ్వగా సంప్రదాయ సిద్ధంగా పూజలు చేసి ఆలయ కమిటీకి అందజేశారు, అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఆలయం భక్తుల సందడి నెలకొంది, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పర్యవేక్షించారు

# కన్నులపండువగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**మేళ్ళచెరువు డిసెంబర్16 ప్రభాతవా ర**



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగరాకాలనీ లో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్స వ కార్యక్రమాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. గోమాతకు పూజలు, విశ్వక్సేన ఆరాధన, స్వామివారికి అమ్మవార్లకు అభిషేకములు, సహస్రనామ కుంకుమార్చనలు, హారతులు, దైవ నామస్మరనభజనలు, గుడిసేవలు, తిరుప్పావై పాషుర మొదటి గానం, పఠనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మండలంలో 141 పోలింగ్ కేంద్రాలు సిద్ధం



**మేళ్ళచెరువుడిసెంబర్16 ప్రభాతవా ర్త**

మండలంలోని 16 గ్రామపంచాయితీలలో 3గ్రామపంచాయితీలు ఏకగ్రీవంకాగా 13గ్రామ పంచాయితీలలో 17వ తేదీ బుధవారం ఎన్నికలు నిర్వహించేందుకు 141 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసారు. 13సర్పంచ స్థానాలకు 38 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 152 వార్డులలో 42వార్డులు ఏకగ్రీవంకాగా 110వార్డులకు 269 మంది అభ్యర్థులు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ పూర్తికాగానే ఓట్ల లెక్కింపుకోసం 13గ్రామాలలో 13లెక్కింపు కేంద్రాలనుసిద్ధంచేసారు. ఎన్నికలు లెక్కింపు కార్యక్రమాలు నిర్వహించేందుకు 658 మంది ప్రభుత్వయంత్రాంగం బాద్యతలు నిర్వహిస్తున్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు ప్రశాంతముగా జరిగేందుకు అభ్యర్థులు, అన్ని పార్టీల నాయకులు, అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని మంగళవారం అధికారులు కోరారు.

## కుష్టు వ్యాధి ముందే గుర్తిస్తే నయమవుతుంది..

రాజాపేట, డిసెంబర్ 16, ప్రభావతవార్త:



కుష్టు వ్యాధి ముందే గుర్తిస్తే నయమవుతుందని వైద్యాధికారి మోసెస్ రాజ్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో లెప్రసి కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు 14 రోజుల సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో లెప్రసి వ్యాధి కారణాలు, లక్షణాలు, వ్యాధి వ్యాప్తి విధానం, ముందస్తు గుర్తింపు, చికిత్స విధానం నివారణ చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా చర్మంపై మచ్చలు, స్పర్శ లేమి, నరాల ప్రభావం వంటి ప్రారంభ లక్షణాలను త్వరగా గుర్తించడం ఎంత ముఖ్యమో వివరించారు. లెప్రసి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, సరైన సమయంలో చికిత్స తీసుకుంటే వికలాంగత నివారించవచ్చని తెలియజేశారు. అలాగే సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, రోగుల పట్ల వివక్ష చూపకుండా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ భీకు నాయక్ , ప్రేమలత, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఆశాలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో స్వాతి నక్షత్ర వేడుకలు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 16,ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా, దేవస్థానం ఆధ్వర్యం లో సామూహిక గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 5:00గంటలకు వైకుంఠ ద్వారం వద్ద దేవస్థానం అధికారులు, అర్చకులు భక్తులతో కలిసి శ్రీ నారసింహుడి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసి గిరిప్రదక్షిణ ప్రారంభించారు. గిరిప్రదక్షిణలో భాగంగా భక్తులు కిలోమీటర్లు కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షిణలు చేశారు. అనంతరం కొండపైకి చేరుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అష్టోత్తర శతఘటాభిషేక కైంకర్యాన్ని ఆలయ అర్చకులు అట్టహాసంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి అమ్మవార్లకు శతఘటాభిషేకాన్ని ఘనంగా చేపట్టారు. 108 కలశాల్లో ఉన్న మంత్రజలంతో స్వామివారికి అర్చనా, అభిషేకాలు నిర్వహించారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

మోటకొండూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త;

ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి పోలింగ్ ప్రక్రియను



సమర్థవంతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. 20 గ్రామపంచాయ తీల రిటర్నింగ్ అధికారులకు నాలుగురూ జోనల్ ఆఫీసర్లకు పోలింగ్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మంగళవారం పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలిం చి పలు సూచనలు చేసిన పోలింగ్ సిబ్బంది అందరూ పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ పేపర్లు కూడా చెక్ చేసుకోవాలన్నారు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రంలో కి ఓటర్ లు ఫోన్ లు తీసుకురాకుండా చూసుకోవాలి. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు గుంపులు గా ఉండకుండా చూసుకోవాలి అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ కూడా పకడ్బందీగా నిర్వహించాలని. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం వీడియో రికార్డింగ్ లో చేయాలని . బ్యాలెట్ పేపర్ లు కౌంటింగ్ సిబ్బంది తప్ప ఎవరు ముట్టుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఎంపీడీవో ఇందిరా ఎం పీ ఓ చంద్రశేఖర్, టి ఓ టి శ్రవణ్ కుమార్, ఉమా శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వార్డు మెంబర్‌కు ఘనంగా సన్మానం.



.ఆలేరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :

ఆలేరు మండలం శారజీపేట గ్రామానికి చెందిన కంతి బాలరాజు ఏడవ వార్డు మెంబర్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన సందర్భంగా టంగుటూరు ప్రీమియర్ ఎక్స్‌ప్లెక్సింగ్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎగ్గిడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కంతి బాలరాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంతి బాలరాజు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిలయ్య, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల అందజేత



ఆలేరు, డిసెంబర్ 16,ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటకు చెందిన సంగి ఎల్లయ్య నివాసం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైన విషయం తెలుసుకున్న సంఘమిత్ర సేవా సంస్థ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. సంస్థ చైర్మన్ బొట్ల సంపత్ సహకారంతో బాధిత కుటుంబానికి నెలరోజులు సరిపడే నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సేవా సమితి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కంతుల శంకర్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు తమ సేవా సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ల సిద్దులు, వడ్డెమన్ నరేందర్, కుండే సంపత్, సంగి మైసయ్య, దొంతుల ఎల్లేష్, బీదని కొమ్మురయ్య, వస్పరి స్వామి, బాలస్వామి, , పల్లె మహేష్,రాయపురం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అండాల్ అమ్మవారికి రెండు గ్రాముల బంగారు చీర అందజేత.



యాదగిరిగుట్ట, డిసెంబర్ 16,ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సిరిసిల్ల కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ ప్రత్యేకంగా తయారు చేసినటువంటి అగ్గిపెట్టెలో ఇమిడే రెండు గ్రాముల బంగారు చీరను ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ ఏఈఓ కి అందజేయడమైనది. ఈ చీర యొక్క పొడవు 5.30 మీటర్లు, వెడల్పు 48 ఇంచులు .

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా ధనుర్మాసోత్సవాలు..



ఆలేరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :

ఆలేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ధనుర్మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మోర్తల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు నుంచి జనవరి 14 వరకు గోదాష్టోత్తర శతమానార్థం ధనుర్మాసోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో తిరుమలై అనుసంధానం, ఆరగింపు, తీర్థ గోష్టి, ప్రాతఃకాలారాధన, ఉత్సవ ముహూర్తాలు, అభిషేకం, అర్చన, తిరుప్పావై సేవా కాలం, ప్రథమ పాశుర సేవనం, తులసి మాలలతో అలంకరణ, వైకుంఠ ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం, లక్ష పుష్కార్చన, అమ్మవారికి గాజుల పూజ, దీపోత్సవం, మంగళ హారతుల పాశురము, కుడారై స్వామివారికి మరియు అమ్మవారికి 108 గంగాళలతో పాయసం నివేదన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధార్మిక కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాశికంటి కృష్ణ, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, నమల వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ భక్తులకు ముస్లిం కుటుంబం అన్న ప్రసాద పంపిణీ

రాజాపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త :


రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో అయ్యప్ప స్వాములకు మంగళవారం 5 వార్డ్ సభ్యురాలు ముహమ్మద్ రేష్మ, అక్బర్ అలీ స్వాములకు అన్న ప్రసాదం భిక్ష అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులు శ్రీ స్వామివారి శరణు ఘోషతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు సర్పంచ్ రాంజీ సాయం



రాజాపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త :

వృద్ధురాలి అంత్యక్రియలకి ఆర్థిక సహాయం మంగళవారం చేసిన పుట్టగూడెం సర్పంచ్ డీసీసీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్ తన మనత్వాన్ని చాటుకున్నాడు. రాజపేట మండలం పుట్టగూడెం తండా లో నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా చీనీభాయి వృద్ధాప్యంతో మరణించగా అంత్యక్రియలకి తన వంతుగా ఆర్థిక సహాయం చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించిన గ్రామస్థుల బరువు బాధ్యతలు పెరిగాయన్నారు , ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బద్రి దేవుల నాయక్ గ్రామశాఖ నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రమేష్ నాయక్ వార్డు సభ్యుడు భీమానాయక్ హచ్చయ్య నాయక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సూర్యాపేట

వార్త

## ఆగిన 100పడకల ఆసుపత్రి పనులను వెంటనే ప్రారంభించాలి

**తుంగతుర్తి . డిసెంబర్ 16. ప్రభాతవా**

తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిపోయిన ఆసుపత్రి భవన పనులను వెంటనే ప్రారంభించాలని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనం ఎదుటనిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం లో గాదరి కిషోర్ కుమార్ ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగా తుంగతుర్తి నియోజక వర్గ కేంద్రం లో వంద పడకల ఆసుపత్రి 45కోట్ల రూపాయలతో మంజూరి ఇచ్చి శంఖు స్థాపన చేయడం జరిగిందనీ అన్నారు. తదనంతరంజరిగిన రాజకీయ పరిణామ్మాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంరావడం. స్థానికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే సామేల్ గెలవడం జరిగింది. గెలిచిన్క మళ్ళీ భూమి పూజ చేసి పనులు ప్రారంభించి.. ప్రభత్వం వచ్చి రెండేండ్లు పూర్తి అవుతున్న ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాకుండా పనులు నిలిపి వేసినందున ప్రభుత్వ నిరక్ష్యాన్ని



ఎండగడుతూ...నిరసన..తెలియ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ వెంటనే చొరవ తీసుకొని ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కాంట్రాక్టర్ కు నిధులు ఇప్పించి ఆగిన పనులనువెంటనే ప్రారంభీంచి ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గుండా గాని రాములు గౌడ్ దొంగరి శ్రీనివాస్ గోపగాని శ్రీనివాస్ వెంకన్న రాములు రమేష్ మనోజ్ ఎల్లయ్య వెంకటేష్ సింహాద్రి ఉప్పలయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

తిరుమలగిరి తిరుమలగిరి మండల కేంద్రంలో ని తెలంగాణ చౌరస్తాలో తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను గంగా నిర్వహించారు నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు మోడెపు సురేందర్ మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దూపటి రవి నా రథం



రెడ్డి కందుకూరి బాబు ఏమోజు రవీందర్ ,షకీల్ పైయముల వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి. డిసెంబర్ 16. ప్రభాతవా్రప్తజాసేవ,**



నియోజకవర్గ అభివృద్ధి రాజకీయాలకు చిరునామాగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ గత పదేండ్ల కిషోర్ కుమార్ పాలనలో నియోజకవర్గానికి అందించిన అభివృద్ధి పనులను పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులను ప్రజల తరఫున పోరాటాలకు ఆయన మార్గ నిర్దేశం అవసరమని నాయకులు వ్యాఖ్యానించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోనీ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, దొంగరి శీను, గోపగాని శ్రీను, మండల కమిటీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**నాగారం డిసెంబర్ 16 ప్రభాతవార్త.**

ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండ గాని అంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా గుండ గాని అంబయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధిని రాజకీయాలకు చిరునామాగా మార్చిన ఘనత కిషోర్ కుమార్ కే దక్కిందని పేర్కొన్నారు భవిష్యత్తులో ప్రజల తరఫున పోరాటాలు చేయడానికి వారి దిశా నిర్దేశం అవసరమని సూచించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పొదిల రమేష్ గౌడ్ కోట సోమలింగం కన్నెబోయిన మల్లేష్ కుంటపల్లి సుధాకర్ తరాల ఆంజనేయులు పొదిల నరేష్ దోమల బాలమల్లు సంపట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం మండలంలో గులాబీ ప్రభంజనం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 16(ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండలంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మండలంలోని మొత్తం 17 గ్రామ పంచాయతీలకు గాను 9 సర్పంచ్ స్థానాలను గెలుచుకొని అధికార పార్టీకి ఊహించని షాక్ ఇచ్చింది. ఓటమి చవిచూసిన స్థానాల్లో కూడా గులాబీ పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా మండల కేంద్రం అర్వపల్లి గ్రామ పంచాయతీలో జనరల్ కేటగిరీకి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి చిల్లంచర్ల విద్యాసాగర్‌కు, బీసీ కేటగిరీకి చెందిన పులిచర్ల ప్రభు యాదవ్ గట్టి పోటీ ఇచ్చారు.ఈ విషయాన్ని మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేశ్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగామని, ఇదే ఊపుతో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మరింత అధిక స్థానాలు గెలుస్తామని గులాబీ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోటీలో లేరు అనుకున్న పార్టీ గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా అత్యధిక స్థానాలు గెలవడం పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని వారు తెలిపారు.

## సర్పంచ్-ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

**తుంగతుర్తి . డిసెంబర్ 16. ప్రభాత వా్బ్తిఆర్ఎస్**



పార్టీ తరఫున ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ మంగళవారం ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పై పెట్టుకున్న నమ్మకమే ఈ విజయం అని పేర్కొన్నారు.నాటి బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకుంటూ ప్రజలు మరోసారి మనకు అవకాశం ఇచ్చారు. సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ప్రజల ఆశలను నిలబెట్టేలా పనిచేయాలని నాయకులు సూచించారు.అదేవిధంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శీను, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీను, రమేష్ ,ఎల్లయ్య ,మనోజ్ , వెంకటమ్మ ,మహేష్ మండల కమిటీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలి

**నాగారం డిసెంబర్ 16. ప్రభాత వార్త.**



కుష్టు వ్యాధిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని నాగారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎనగందుల నాగరాజు అన్నారు.ఈ నెల 18 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే కుష్ఠు వ్యాధి కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం గురించి అరోగ్య సిబ్బంది కి, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ... ప్రతి ఇంటింటికీ ఆశ కార్యకర్తలు వెళ్ళి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించాలని,ఎవరైనా వ్యాధి బారిన పడితే సకాలంలో గుర్తించి వారికి యం. డి. టి. చికిత్స ద్వారా వైద్యం అందించి నట్లయితే కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. వ్యాధి ముదిరినట్లైతే అంగవైకల్యం ఏర్పడుతుందని,ప్రజలు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చు నాయక్ డాక్టర్ హర్షవర్ధన్ హెచ్ది విమలమ్మ పీహెచ్ఎన్ అరుణ్ కుమారి సుజాత రామచంద్ర యాదగిరి సరస్వతి అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్ఠ వ్యాధి నిర్ధారణపై అవగాహన కార్యక్రమం

జాజిరెడ్డిగూడెండిసెంబర్ 16 (ప్రభాత వార్త)



ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, అర్వపల్లి లో కుష్ఠ వ్యాధి కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం గురించి ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఈ నెల 18 నుండి 31 వరకు జరుగనుంది.డాక్టర్ భూక్యా నగేష్ నాయక్, వైద్యాధికారి తెలిపారు, ప్రతి ఇంటికి ఆశ కార్యకర్తలు వెళ్లి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించడం జరుగుతుందని. ఎవరైనా వ్యాధి బారిన పడితే, సకాలంలో గుర్తించి, ఔషధ చికిత్స ద్వారా వైద్యం అందిస్తే కుష్ఠ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని చెప్పారు.వీరి ప్రకారం, వ్యాధి ముదిరినట్లయితే అంగవైకల్యం ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి, ప్రజలు ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలకు సహకరించాలి.ఈ కార్యక్రమంలో సి ఏచ్ ఓ మాలోతు బిచ్చు నాయక్, ఎం ఎల్ హెచ్ పి వీరయ్య, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టని సవరిస్తే ఉపేక్షించే సమస్యలు లేదు

**నాగారం డిసెంబర్ 16 ప్రభాతవార్త.**




కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తే ఉపేక్షి ంచే సమస్య లేదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పని దినాలను 100 నుండి 120 రోజులకు పెంచుతున్నట్లు పైపై మెరుగులు దిద్ది ఉపాధి హామీ చట్టని నిర్వీర్యం చేయాలని చూస్తుందని పేర్కొన్నారు పార్లమెంట్లో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజు గార్ అజివిక మిషన్ పేరు మారుస్తూ కొత్త చట్టాన్ని తేవాలని చూస్తుందని వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు లేనిపక్షం లో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు గొడ్డలి నరసయ్య కమటం బుచ్చాలు వే ర్పుల లక్ష్మయ్య మామిడి సుధాకర్ తుంగభిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నేడే మూడో విడత గ్రామ పంచాయతీల ఎన్నికలు

**ప్రత్యేక బలగాలతో రూట్ మార్చ్ నిర్వహించిన పోలీసులు**

**చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలో ఈనెల 17వ తేదీన జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలోని 26 గ్రామపంచాయతీలు, 236 వార్డులకు గాను మూడు గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలు, 21 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 23 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు 59 మంది, 215 వార్డు సభ్యుల స్థానాలకు 517 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పోలింగ్ జరగనుంది. అధికారులు భోజనం తర్వాత రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించి ఎప్పటికప్పుడు ఫలితాలను ప్రకటిస్తారు.



ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు చేశారు. చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్, చౌటుప్పల్ రూరల్ సీఐ రాములు ఆధ్వర్యంలో గ్రామాలలో 144 సెక్షన్ విధించి తగిన బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా మండలంలో అతిపెద్ద గ్రామ పంచాయతీ దండు మల్కాపురం గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా ఉండేందుకు కానీ ముందస్తుగా మంగళవారం రోజు ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో పాటు ఆర్మీ ఫోర్స్ ను ఏర్పాటుచేసి రూట్ మార్చ్ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలలో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాలలో పర్యవేక్షణ కోసం అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేశారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో ఈ నెల 17న మూడో విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్, రిజల్ట్స్ తదితర విషయాలకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఎన్నికల సిబ్బందికి ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల సిబ్బంది తమకు అందజేసిన ఎన్నికల సామాగ్రిని తీసుకొని కామకో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీవో సందీప్ కుమార్ తదితర అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 16ప్రభాతవార్త**



నారాయణపురం మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నిర్వాహానకు సర్వం సిద్ధమైంది. మండలంలో 31 గ్రామపంచాయతీలు, 260 వార్డులు ఉండగా 20151 పురుషులు, 19962 స్త్రీలు, మొత్తం 40113 ఓటర్లు ఉన్నారు. దపగండితండా, వాచ్యతండా, పల్లగట్టుతండా, గంగముల్లతండా, రాచకొండ, ఐదు గ్రామ పంచాయతీలు, ఆయా గ్రామాల్లో అని 30 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 26 గ్రామపంచాయతీలకు 230 వార్డులకు 164 మంది సర్పంచ్ అభ్యర్థులు, 712 వార్డు సభ్యులు బరిలో నిలిచారు. ఎన్నికల నిర్వహణకోసం7 క్లస్టర్లను, 36 పోలింగ్ లొకేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం260 పోలింగ్ స్టేషన్ లల్లో 11 పోలింగ్ కేంద్రాలు సమస్యత్మక మైనవిగా గుర్తించారు. 31 మంది స్టేజి వన్ స్టేజ్ 2 అధికారులను నియమించారు. మాండల కేంద్రంలో మంగళవారం ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు7 రూట్లు గా విభజించారు. 7 మంది జోనల్ అధికారులను నియమించారు. ఎంసీసీ టీంకు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి లీడర్ గా వ్యవహరించనున్నారు. చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతిభద్రతలను పర్యవేక్షి ంచనున్నారు.

## ప్రపంచ ఐక్యతను, స్నేహాన్ని పెంపొందించడమే ఇస్కప్ లక్ష్యం

**డిసెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సమాజంలో భిన్న సంస్కృతులు, అనేక భాషలు, ఆచార అలవాట్లు కలిగిన విభిన్న ప్రజల మధ్య ఐక్యత కొరకు భారతదేశంతో స్నేహ సంబంధాలు కలిగి ఉండే ప్రపంచ దేశాల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించి మన సంస్కృతి పట్ల, విశ్వాసాల పట్ల సానుకూల వైఖరి కలిగి ఉంటూ స్నేహభావంతో విశ్వ మానవ కళ్యాణం కొరకు ఇండియన్ కల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ ఇస్కప్ పనిచేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం హనుమకొండలో ఇష్కఫ్ సభ్యత్వ చేర్పింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరునవ్వు పలకరింపు, స్నేహ భావం ఆధునిక యుగములో కొరబడుతుందని పేర్కొన్నారు. ఇస్కప్ ఆర్గనైజేషన్ ద్వారా దేశాల మధ్య సంస్కృతుల మధ్య, భిన్న భాషలు మతాల మధ్య సామరస్యాన్ని, స్నేహాన్ని పెంపొందింప చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న హనుమకొండ జిల్లా ఇష్కఫ్ మహాసభను, జనవరి 18న హైదరాబాదులో జరుగు ఇష్కఫ్ రాష్ట్ర మహాసభను, జనవరి 30, 31న చెన్నైలో జరుగు ఇండియన్ కల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇష్కఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేదునూరి రాజమోళి, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ఇస్కప్ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్ కుమార్, నవ చైతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, ఉస్మాన్ పాషా, సూర్యం వెంకటేశ్వర్లు, నగరబోయిన కావేరి తదితరులు పాల్గొన్నారు.






## తొట్ల మల్లమ్మది అసమాన త్యాగాల చరిత

**..నూతనకల్.. డిసెంబర్ 16 ప్రభాతవార్త.**



.నూతనకల్ ప్రాంతంలో తొట్లమల్సూరు మల్లమ్మ దంపతులది అసమాన త్యాగాల చరిత అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తొట్ల మల్లమ్మ ఇటీవల వయోభారంతో మరణించగా ఆమె కుమారుడు మండల సిపిఐ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ ను పరామర్శించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో నాడు తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి వరకు జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో తొట్ల మల్సూరు మల్లమ్మ దంపతులది ప్రధాన పాత్ర అని, నేడు వారి కుమారుడు అన్ని ప్రజా ఉద్యమాల్లో ముందు ఉండడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు. ఇవాళ దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యమేలుతూ వామపక్ష ఉద్యమాన్ని అంతమొందిస్తామని బీరాలు పలుకుతున్నారని అటు సూర్యుడు ఇది పొడిచినా ఎర్రజెండాను కదిలించలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, మండల సిపిఐ కార్యదర్శి తోట్ల ప్రభాకర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు గురుస్వామి ఉన్నారు

## ది కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ కల్పలత సూపర్ బజార్ ఆకస్మిక తనికి

**ప్రభాతవార్త సుబేదారి:**

హనుమకొండ జిల్లా ది కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ కల్పలత సూపర్ బజార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొదటగా ఎమ్మెల్యే గారు వెళ్లిన వెంటనే కార్యాలయంలో సిబ్బంది లేకపోవడం వల్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రిజిష్టర్ లో 7 గురు సిబ్బంది ఉన్నప్పటికీ కేవలం ముగ్గురు మాత్రమే హాజరవడం అందులో ఇద్దరు మాత్రమే విధులలో ఉండటం ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే రికార్డులు, రిజిస్టర్, జమ, ఖర్చు తాలూకా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఎమ్మెల్యే తనికీలలో ప్రధానంగా దృష్టికి వచ్చిన అంశాలు : గతపాలకుల చేతిలో ఇంకా కీలు బొమ్మల్లా వ్యవహరిస్తూ సభ్యత్వ నమోదులో ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని తనికీలలో స్పష్టంగా కనిపించాయి. సభ్యత్వ నమోదుకు చెల్లించిన రుసుము మొత్తాన్ని పక్కదారిలో ఉపయోగించి వాటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవు. కల్పలత సూపర్ బజార్ పాలకమండలి సభ్యులు తమ స్వప్రయోజనాలకు డీజిల్, పెట్రోల్ గడిచిన 3 ఏళ్లుగా వాడుకున్నారని వాటికి ఎటువంటి అనుమతులు లేవని, డీజిల్ డబ్బులు కూడా చెల్లాయించలేదని దృష్టికి వచ్చాయి. కో ఆపరేటివ్ ఆదినంలో నడుస్తున్న పెట్రోల్ బంక్ లో 10 మంది సిబ్బంది పేరుతో నెలకు 10000/ ల చొప్పున జీతాలను తీసుకుంటున్నారు. జీతాలు తీసుకుంటున్న వారి వివరాలు రిజిస్టర్ లో ఉన్నప్పటికీ వారి సంతకాలు లేవు. తనికీలా అనంతరం రిజిస్టర్ లను వెంటనే జప్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ ద్వారా వివరించారు. ఠిదీవీ గారు కార్యాలయం చేరుకుని పరిశీలించారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

యాదగిరిగుట్ట, డిసెంబర్ 16,ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వాతి నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థానం ప్రాంగణంలో సుప్రజ హాస్పిటల్, హైదరాబాద్ వారి సహకారంతో విస్తృత స్థాయిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడినది. ఈ వైద్య శిబిరంలో ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, స్థానిక ప్రజలు, దేవస్థానం ఉద్యోగులు, భద్రతా సిబ్బంది,ఇతరులకు వివిధ వైద్య సేవలు అందించబడినవి. సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు, వైద్య సలహాలు తదితర సేవలను సుప్రజ హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సేవలను పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు వినియోగించుకున్నారు. భక్తుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు ఎంతో కీలకమైన సీపీఆర్ (దిశిళి - ధ్ర్ర్ర్ర్ర్ర్ర శ్ర్ర్ర్ర్ర్ర) పై దేవస్థానం పోలీస్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, ఆలయ సిబ్బందికి ప్రాయోగిక శిక్షణను కూడా ఈ సందర్భంగా అందించడమైనది. ఈ శిక్షణ ద్వారా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. భక్తులకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో, ఈ నెలలో జరగనున్న వైకుంఠ ఏకాదశి పర్వదినాన



కూడా ఇదే విధంగా విస్తృత వైద్య శిబిరం నిర్వహించబడును. ఆ రోజున నిర్వహించబడే వైద్య శిబిరాన్ని భక్తులు, స్థానిక ప్రజలు, ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా వచ్చే భక్తులకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నది.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం

యాదగిరిగుట్ట, డిసెంబర్ 16,ప్రభాతవార్త:



గోదాదేవి అలంకారణలో అమ్మవారి ఆస్థానం, హారతి నివేదన... మనోస ాధుడిని వర్ణిస్తూ తొలి పాశుర పఠనంతో పంచ నారసింవాులతో స్వయంభూ క్షేత్రంగా విలని ల్లుతాున్న యాదగిరిగుట్ట లో ధనుర్మాసోత్స వాలకు తెర తీశారు.సూర్యుడు ధనుర్రాసి లోకి ప్రవేశించిన సమయాన మంగళవారం మధ్యాహ్నం 12.47 గంటలకు ఈ వేడుకలను ప్రారంభించారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలోని 30 రోజులపాటు గోదాదేవి రచించిన కీర్తి, కీర్తించిన పాశురాలను గానం చేస్తూ వేడుకలను నిర్వహిస్తారు. ఆ మేరకు తొలి పాశుర పఠనం చేస్తూ ప్రధాన పూజారి కాండూరీ వెంకట చార్యులు విశిష్టతను వివరించారు.అమ్మవారికి ఇష్టమైన పొంగలి ప్రసాదం నైవేద్యంగా సమర్పించారు.

# బాధ్యతగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

హుజూర్ నగర్ రూరల్, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును విరిగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని వి వి విద్యా మందిర్ పాటశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో ని 10 గ్రామ పంచాయితీ లలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సామాగ్రితో సిబ్బంది ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం



జరిగిందని చెప్పారు . ఉదయం 7 గంటల నుంచి మధ్యాన్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందన్నారు . పోలింగ్ సమయంలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని , పటిష్ట బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది,ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం వేపలసింగారంలో ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ పోలింగ్ కేంద్రం ను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేపల సింగారం గ్రామంలో 14 వార్డులలో 4,396 మంది ఓటర్లు ఉన్నారని ఓటు వేసేవారు ఓటు వేసేందుకు వచ్చిన వారికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని దివ్యాంగుల కొరకు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో సుమంత్ రెడ్డి, తహసిల్దార్లు కవిత, ఎంపీ ఓ లావణ్య , పంచాయతీ సెక్రెటరీలు ప్రవీణ్, ఆర్వో లు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం

నేరేడుచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా ధనుర్మాస మహో త్స వాలు ప్రారంభించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ, ప్రత్యేక అభిషేకాలు చేసి, తిరుప్పావై మొదటి భాగాన్ని భక్తిశ్రద్ధలతో పఠించారు, అత్యధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు, ఆలయ కమిటీ బత్తుల కావలసిన ఏర్పాట్లను పరిరక్షించి తీర్థ ప్రసాదాలను అందజేశారు,

## అభ్యర్థుల ఎంపిక లోపాలు, నిర్లక్ష్య ధోరణి..

## సగం కంటే తక్కువ కాంగ్రెస్ సర్పంచుల గెలుపు..

.... రాజాపేట, డిసెంబర్ 16, ప్రభాతవా

అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక, నిర్లక్ష్య ధోరణి లాంటి కారణాలతో రాజాపేట మండలంలో సగం కంటే తక్కువ మంది కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచులు మాత్రమే గెలుపొందారు. రాజపేట మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా రెండు గ్రామ పంచాయతీలలో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అందులో పుట్టగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ కి చెందిన రాంజీ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మొల్ల గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీకి చెందిన జెన్నపల్లి బాలరాజు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 21 గ్రామపంచాయతీలలో ఈ నెల 11వ, తేదీన సర్పంచి వార్డు సభ్యుల ఎన్నికలు జరగగా, అన్ని గ్రామ పంచాయతీలలో అధికార కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు చెందిన మద్దతుదారులు పోటీ చేశారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థుల ఎంపిక విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో పాటు, కొన్ని స్థానాలలో నిర్లక్ష్యం వహించడం వల్ల ఫలితాలు నిరాశగా వచ్చాయి. 10 గ్రామపంచాయతీలలో సర్పంచులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు గెలుపొందగా ఏకగ్రీవంతో కలిపి 11 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ సర్పంచులు ఎన్నికైనట్లు అయింది. కాగా నమిల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ వ్యక్తి పులి రాజు సర్పంచిగా గెలుపొందారు. మరికొన్ని చోట్ల ఇద్దరు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడంతో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వ్యక్తులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. మరికొన్నిచోట్ల అభ్యర్థి ఎంపికలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో అసంతృప్తి చెందిన సదరు వ్యక్తులు టిఆర్ఎస్ పార్టీలో చేరి సర్పంచులుగా గెలుపొందారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి పలువురు తీసుకొచ్చినప్పటికీ ఏకాభిప్రాయం లేకపోవడంతో సగం కంటే తక్కువ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వారు గెలుపొందారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల ప్రభావం రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలపై ఉంటుందని తెలిసినప్పటికీ ఈ విధంగా ప్రవర్తించడం పట్ల పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుమానాలు అసంతృప్తితో ఉన్నారు. మండల కేంద్రమైన రాజాపేట లో సర్పంచ్ అభ్యర్థి మూడో స్థానంలో నిలిచారు. గ్రామంలో నాయకులలో అనైక్యత, పలు వార్డు సభ్యుల ఎంపిక, సమన్వయ లోపం కారణాలతో రాజపేట లో కాంగ్రెస్ పార్టీకి బిజెపి,టిఆర్ఎస్ తర్వాత మూడో స్థానంలో నిలిచే ఓట్లు దక్కాయి. కొందరు కాంగ్రెస్ నేతలు కొన్ని గ్రామాలకే పరిమితమై ఆ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం మాత్రమే కృషి చేశారు. ఇలా అనేక కారణాలతో సగం కంటే ఎక్కువ స్థానాలు రావలసిన కాంగ్రెస్ పార్టీ సగం కంటే తక్కువ సర్పంచ్ స్థానాలకు సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మొత్తం 23 గ్రామ పంచాయతీలలో 11 కాంగ్రెస్, 10 టిఆర్ఎస్, ఒకటి బిజెపి, ఒకటి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారు.

## ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్16,ప్రభాతవా



మ్తండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామి వారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, శ్రీనివాసచార్యులు,ములుగు లింగం బాబు, సత్యవతి,గూడెపు శ్రీనివాస్,సీతమ్మ,మంచాల శ్రీధర్,కవిత,వెంకటరెడ్డి, సత్యబాబు,వెంకట్ నారాయణ,సత్యనారాయణ, రమణ,మమత, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, జి శ్రీనివాస్ రెడ్డి,వై రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాకర్లపల్లి మాజీ సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త;

మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, టిఆర్ఎస్వీ నియోజకవర్గ సెక్రెటరీ ఆకుల సాయికుమార్ మంగళ వారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కాకర్లపల్లి గ్రామానికి ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు మంత్రి ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్నికైన వార్డ్ మెంబర్లు మంత్రిని శాలువాతో సత్కరించారు.గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలనీ నూతనంగా ఎన్నికైనా వార్డ్ మెంబెర్లకు మంత్రి సూచించారు.

## మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



తెలంగాణా లో జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా మూడో విడత లో నేడు హుజూర్ నగర్ మండలం లో జరగనున్న సర్పంచ్ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని వివి విద్యామందిర్ లో డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్ ఏర్పాటు చేసి ఎన్నికల అధికారులకు ఎన్నికల సామగ్రి ని అందజేశారు. మండలంలోని జరగనున్న 10 గ్రామపంచాయితీలకు 6 రూట్లను ఏర్పాటు చేసి ఎన్నికల సామాగ్రిని తరలించారు. మండలంలో ఏర్పాటు చేసిన 102 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటల కు ఓటింగ్ ప్రక్రియ మొదలు మద్యాన్నం 1 గంట వరకు ఓటింగ్ జరపనున్నట్లు ఎంపిడివో తెలిపారు .ప్రశాంత వాతావరణం లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగేలా ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత , ఎంపీడీవో లు గిరి బాబు , పి .ఝాన్సీ ,సూపరిండెంట్ జోగు శ్రీనివాస రెడ్డి , మాస్టర్ ట్రైనర్ రామిశెట్టి శ్రీనివాసరావు,పీవో లు,ఏపీఓ లు తదితరులు పాల్గొన్నారు .

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

మేళ్ళచెరువుడిసెంబర్ 16 ప్రభాతవా ర్త

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ పరిశిలించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అభ్యర్థులు, అన్నిగ్రామాలప్రజలు, అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘ నియమ, నిబంధనలను సక్రమంగా పాటించాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగమంతా శ్రద్ధగా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్.డి.ఓ. శ్రీనివాసులు, తహశీల్దార్ నూకల రాజేందర్రెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్‌అ తో పాటు పలువురు ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(గరిడేపల్లి) , డిసెంబర్ 16, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలను అధికారులు సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలక వీడు, హుజూర్నగర్, మఠంపల్లి మండలాల్లో మంగళవారం ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం జరుగుతున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అలాంటి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. హుజూర్నగర్ డివిజన్ పరిధిలోని హుజూర్నగర్ మఠంపల్లి పాలక వీడు చింతలపాలెం మేళ్లచెరువు గరిడేపల్లి నేరేడుచర్ల మండలాల పరిధిలో 146 గ్రామపంచాయతీ సర్పంచులకు, 1318 వార్డు సభ్యులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 22 మంది సర్పంచులు, 257 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. దీంతో డిసెంబర్ 17 బుధవారం 124 గ్రామపంచాయతీలకు, 1061 వార్డు సభ్యులకు 1176 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు నిర్వహించేందుకు అంతా సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు సామాగ్రి అంతా ఉన్నదో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు. కొన్నిచోట్ల సర్పంచులు ఏకగ్రీవమయ్యారని అక్కడ వార్డులకు ఎన్నిక జరుగుతుందని, వార్డు సభ్యులు ఏకగ్రీవం అయిన చోట సర్పంచులకు ఎన్నిక ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాలెట్ పేపర్లు తీసుకునే విషయంలో ఆర్వో తో పాటు ఎన్నికల సిబ్బంది చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం అక్కడ ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి తో పాటు ఎంపీడీవో కి సమాచారం అందిస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా గుర్తులను జాగ్రత్తగా పెట్టాలని వాటిని పోలింగ్ కేంద్రం ముందు ప్రదర్శించాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఒంటిగంట లోపే 100!! పోలింగ్ నమోదు అయినప్పటికీ మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ బ్యాలెట్ బాక్స్ సీల్ చేయరాదని ఫారాలు నింపరాదని తెలిపారు. ఎవరైనా 100!! ఓటింగ్ నమోదయిందని బ్యాలెట్ బాక్సులు సీల్ చేసిన పారాల నింపిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మధ్యాహ్నం ఒంటిగంట అనంతరం పోలింగ్ కేంద్రం ప్రాంగణంలో ఎవరైనా ఓటర్లు ఉంటే వారికి చివరి నుంచి వరుస క్రమంలో టోకెన్లు జారీ చేసి అందరూ ఓటేసిన అనంతరం పోలింగ్ ముగింపు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం వేరువేరుగా



ఏర్పాటు చేసే అక్కడికి బ్యాలెట్ బాక్సులను పోలీసు భద్రతతో ప్రత్యేకమైన వాహనం ద్వారా తరలించాలని ఆదేశించారు. మధ్యాహ్నం రెండు గంటలకు లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని, దీనికోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఫలితాల విషయంలో లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి చివరి వరకు వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. సందేహం ఉన్న ఓట్లపై నిర్ణయం తీసుకున్న తర్వాతే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. సర్పంచి ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా మొదటి నోటీసు ఇవ్వాలని, అది సాధ్యం కాకపోతే రెండవ నోటీస్ జారీ చేసి డిసెంబర్ 18న కోరం ఏర్పడితే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలన్నారు. రెండవసారి కూడా ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించటం సాధ్యపడకపోతే డిసెంబర్ 18న మధ్యాహ్నం మూడవ నోటీస్ జారీ చేసి కోరం లేకుండానే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ఎక్కువ ఓట్లు ఉన్నచోట ఆరువోళ్లకి సహాయం కోసం ఏఆర్వోలను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు రెండు, మూడు టేబుల్స్ ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం రీకౌంటింగ్ చేసేటప్పుడు జిల్లా ఎన్నికల విభాగం అనుమతితో ఎన్నికల ఫలితాలు ప్రకటించాలన్నారు. రీకౌంటింగ్ చేసేటప్పుడు రీవెరిఫికేషన్ చేయరాదని కేవలం ఓట్లు మాత్రమే లెక్కించాలని సూచించారు. ఎన్నికలు నిర్వహించే గ్రామాలలో శాంతి భద్రతల విషయంలో, పోలింగ్ విషయంలో ఏదైనా గందరగోల పరిస్థితి ఏర్పడితే అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పై అధికారులకు తెలపాలని సూచించారు. గ్రామాలలో ఎన్నికల నిర్వహించి సిబ్బందికి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయటం బాధ్యతగా భావించి ఓటింగ్లో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచాలు కాల్చడం లాంటివి చేయరాదని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ లక్ష్యం

గరిడేపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

:ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం గరిడేపల్లి మండల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలీసులు అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్ల క్ష్యం వహించవద్దని సూచించారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన ప్రాంతాలను విడిచిపెట్టవద్దని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలని ఆదేశించారు. అనుమతిలేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల పరిసరాల్లోకి అనుమతించవద్దని, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఓటర్లు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకువస్తున్నారా అనే అంశంపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండలంలో మొత్తం 10 రూట్లు, 26 గ్రామాల్లో 49 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కోదాడ డీఎస్పీ బి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 5 గురు సీఐలు, 9 మంది ఎస్ఐలు, 160 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పీసీలు, హోమ్ గార్డులతో కలిపి మొత్తం 170 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండలంలో సెక్షన్ 144 అమల్లో ఉన్నందున గుమికూడవద్దని ప్రజలకు సూచించారు. పొనుగోడు, వెలిదండ, గడ్డిపల్లి, కుతుబ్బాపురం, గానుగబండ, గారకుంట తండా, కల్మలచెరువు, శీత్ల తండా, సొమ్ల తండా, లంబ తండా, రాయనిగూడెం, రంగాపురం, కీతవారిగూడెం గ్రామాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ బి. శ్రీనివాస్ రెడ్డి, హుజూర్‌నగర్ సీఐ జి. చరమంద రాజు, మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ నరేష్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తప్పిపోయిన వ్యక్తిని తల్లిదండ్రులకు అప్పగింత

మోతె, డిసెంబరు 16 ప్రభాత వార్త.



తొమ్మిదేళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి మంగళవారం మోతె పోలీసుల సమక్షంలో తల్లిదండ్రుల వద్దకు చేరాడు. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్డుపై చిరిగిన బట్టలతో, పెరిగిన జుట్టు–మీసాలతో తిరుగుతున్న వ్యక్తిని గమనించిన ఖమ్మం పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్ ఫౌండర్ శ్రీనివాస్‌కు తెలియజేశారు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తన బృందం వివరాలను సేకరించి అతని చిరునామాను గుర్తించారు. అనంతరం మోతె పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ శ్రీరాములు సమక్షంలో నాగరాజును అతని తండ్రి వెంకన్నకు అప్పగించారు. తొమ్మిదేళ్ల అనంతరం కుమారుడు క్షేమంగా తిరిగి రావడంతో తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు, అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ని అభినందించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



వేములపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

రెండో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో భారీ మెజారిటీ సాధించిన వేములపల్లి మండలం సల్కునూరు గ్రామ సర్పంచ్ నారబోయిన సతీష్ ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఘనంగా సన్మానించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులను పూలమాలలతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364